
RNI NO. TELTEL/2022/83470 ●manasakshi.in

# మనసాక్షి
మీకోసం

తెలుగు దినపత్రిక ఎడిటర్: మల్లె నాగిరెడ్డి


పేదల ప్రభుత్వంపై ప్రతిపక్షాల బురద రాజకీయం
-7లో


డిజిపి ఎదుట లొంగిపోయిన కేశాలు
-7లో

నల్గొండ హైదరాబాద్ సంపుటి : 4. సంచిక :205 శనివారం 11 ఏప్రిల్ 2026 పేజీలు 8 వెల: రూ.1.00 epaper.manasakshi.in


-2లో

## పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలపై
# కాంగ్రెస్ ఫోకస్

తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, కర్ణాటక సీఎం సిద్ధరామయ్య, హిమాచల్ ప్రదేశ్ సీఎం సుఖ్వీందర్ సింగ్ సుక్కు ఈ సమావేశంలో పాల్గొని తమ రాష్ట్రాల నివేదికలను సమర్పించారు. కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక పార్లమెంట్ సమావేశాలను ప్రకటించిన నేపథ్యంలో కాంగ్రెస్ ప్రధానంగా ఈ క్రింది అంశాలపై తన వాణిని వినిపించాలని నిర్ణయించింది.

- నియోజకవర్గాల పెంపుపై మొండిగా వెళ్తే.. ప్రజా ఉద్యమం తప్పదు
- కేంద్రాన్ని హెచ్చరించిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి
- ఉత్తర, దక్షిణాది రాష్ట్రాల మధ్య సమతౌల్యం పాటించాలని సూచన
- రాష్ట్రాల జీడీపీ ఆధారంగా సీట్లు ఇవ్వాలని డిమాండ్
- సీనియర్లను గౌరవించిన చరిత్ర భారాసకు లేదని మండిపాటు


-2లో

## అన్నా.. నన్ను దేవుడే
# పంపిండు...

- మీతో కలిసి పని చేయమని చెప్పిండు
- ఎర్రవల్లిలో కెసిఆర్‌తో జీవన్ రెడ్డి భేటీ
- ఆప్యాయంగా ఆలింగనం చేసుకుని పలకించిన కెసిఆర్



మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌తో ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌లో మాజీ మంత్రి జీవన్ రెడ్డి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా భావోద్వేగానికి గురయ్యారు. 'అన్నా.. మీతో కలిసి పని చేయమని దేవుడే పంపించాడన్నా' అని కేసీఆర్‌తో అన్నారు. " ప్రస్తుతం రాష్ట్రానికి నష్టం జరుగుతోంది. కేసీఆర్‌తో కలిసి పని చేయాల్సిన అవసరం ఉంది. ఇన్నాళ్లకైనా కేసీఆర్‌తో కలిసి పని చేసే అవకాశం రావడం సంతోషం" అని జీవన్‌రెడ్డి అన్నారు.


2లో..

## కాళేశ్వరాన్ని రెండేళ్లుగా
# ఎందుకు నానబెట్టారు

- ఇప్పుడే రిపేర్లు చేయడంలో ఆంతర్యం ఏమిటో
- గతంలోనే చేసివుంటే రైతులకు మేలు జరిగేది కదా
- కేవలం కమిషన్ల కోసమేనేమో అన్న అనుమానాలు

రియల్ ఎస్టేట్ కోసమే ఫ్యూచర్ సిటీ జపం

జిహెచ్‌ఎంసిలో తీవ్ర అవినీతి జరుగుతోంది

మీడియా సమావేశంలో జాగృతి అధ్యక్షురాలు కవిత

## మహిళా సాధికారత కోసమే నియోజకవర్గాల
# పునర్విభజన

దక్షిణాది రాష్ట్రాలకు నష్టం జరగకుండా చూస్తాం

కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి



హైదరాబాద్: మహిళా రిజర్వేషన్ బిల్లు అమలుకు నియోజకవర్గాల పునర్విభజన అనివార్యమని.. దీనిపై కాంగ్రెస్ పార్టీ అనవసర రాద్ధాంతం చేస్తోందని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ధ్వజమెత్తారు. దశాబ్దాలుగా మహిళా రిజర్వేషన్లను అడ్డుకున్న పార్టీలు, ఇప్పుడు భాజపా చిత్తశుద్ధితో అడుగులు వేస్తుంటే విమర్శించడం హాస్యాస్పదమన్నారు. హైదరాబాద్‌లోని డాక్టర్ మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థ (ఎంసీఆర్‌హెచ్‌ఆర్‌డీ)లో హైదరాబాద్ జిల్లా అభివృద్ధి సమన్వయ, పర్యవేక్షణ కమిటీ (దిశా) సమావేశం శుక్రవారం నిర్వహించారు. అనంతరం మీడియాతో కిషన్‌రెడ్డి మాట్లాడుతూ.. 'గతంలో కాంగ్రెస్ హయాంలో అనేకసార్లు నియోజకవర్గాల పునర్విభజన జరిగింది. ఇది రాజ్యాంగబద్ధమైన అవసరం. మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు దక్కాలంటే నియోజకవర్గాల పునర్విభజన జరగాల్సిందే. పునర్విభజన వల్ల ఉత్తరాది రాష్ట్రాలకు లాభం, దక్షిణాది రాష్ట్రాలకు నష్టం జరుగుతుందన్న ప్రచారం గర్హనీయం. ప్రధాని నరేంద్రమోదీ అన్ని రాష్ట్రాలను సమాన దృష్టితో చూస్తారు. దక్షిణాది రాష్ట్రాలకు ఒక్కశాతం కూడా నష్టం జరగకుండా చూస్తాం. పునర్విభజన కమిటీలో అన్ని పార్టీల సభ్యులకు చోటు ఉంటుంది. అక్కడ నిర్మాణాత్మక సూచనలు ఇవ్వవచ్చు" అని అన్నారు.

**హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ పెంచాలి**

తెలంగాణకు గుండెకాయ వంటి హైదరాబాద్ నగర అభివృద్ధిపైనే రాష్ట్ర భవిష్యత్తు ఆధారపడి ఉంటుందని.. నగర బ్రాండ్ ఇమేజ్‌ను మరింత పెంచేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఎంసీఆర్‌హెచ్‌ఆర్‌డీలో దిశా సమావేశం శుక్రవారం 8 గంటల పాటు సుదీర్ఘంగా సాగింది. ఆయనతో పాటు హైదరాబాద్ కలెక్టర్ దాసరి హరిచందన, జిల్లా ఉన్నతాధికారులు పాల్గొన్నారు.


2లో

## మరోమారు షాకిచ్చిన పసిడి ధర

తాజాగా 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధరపై ఏకంగా రూ.1,520 పెరగడంతో, ప్రస్తుతం రూ.1,53,000 మార్కుకు చేరుకుంది.

## పదేళ్లలో తెలంగాణను
# ఆగం చేశారు



- ఇప్పుడేమో ఘనకార్యాలు చేసినట్లు బిల్డప్
- హరీష్ రావు వ్యాఖ్యలపై మండిపడ్డ జూపల్లి

హైదరాబాద్: గత ప్రభుత్వ నాయకులకు సరైన ఆలోచన, అవగాహన లేక రాష్ట్రానికి తీవ్ర నష్టం చేశారని మంత్రి జూపల్లి కృష్ణారావు ఆరోపించారు. నీళ్లు లేని చోట మాత్రం పదేళ్లలో అనేక ప్రాజెక్టులు కట్టారని విమర్శించారు. కాళేశ్వరం ఇందుకు నిదర్శనమని అన్నారు. పలమూరులో పదేళ్లుగా ఒక్క పని చేయలేదని అన్నారు. బీఆర్ఎస్ పార్టీకి ధనిక రాష్ట్రం అప్పగిస్తే, రూ.8 లక్షల కోట్లు ఎందుకు అప్పు చేశారని విమర్శించారు. పాలమూరు ప్రాజెక్టు కాలువలకు ఇంకా అనుమతే రాలేదన్న జూపల్లి.. పాలమూరు ప్రాజెక్టుపై రాజకీయాలు చేస్తోంది మీరా? మేమా? అని నిలదీశారు. పాలమూరు ప్రాజెక్టును 80శాతం పూర్తి చేశామని అబద్దాలు చెబుతున్నారని మండిపడ్డారు. అబద్దాలతోనే పాలన చేశారని, ప్రజలను మోసం చేశారని అన్నారు. హరీష్ వ్యాఖ్యలపై మంత్రి మండిపడ్డారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు పనులు 80 శాతం పూర్తయ్యాయని హరీశ్‌రావు చెబుతున్న మాటల్లో ఏమాత్రం వాస్తవం లేదని మంత్రి జూపల్లి కృష్ణారావు స్పష్టం చేశారు. రూ.80 వేల కోట్ల అంచనా వ్యయం ఉన్న ప్రాజెక్టులో కేవలం రూ.25 వేల కోట్లు ఖర్చు చేసి 80 శాతం పనులు ఎలా పూర్తి చేశారని నిలదీశారు.

## రాజ్యసభ సభ్యుడిగా నితీశ్ ప్రమాణం


2లో..

## మావిగన్ పై ఐదేళ్లలో ఎందుకు మాట్లాడలేదు

- అప్పుడు మూడు రాజధానులని ఎందుకు అన్నారు
- ఐదేళ్లలో రాజధాని కోసం ఒక్క ఇటుకైనా పేర్చారా
- ప్రజావేదిక కూల్చివేతతో విధ్వంసం మొదలు పెట్టారు
- పులివెందులకు అవి గొడ్డలి పేరు పెట్టాలి
- అమ్మ విజయమ్మకు బొత్స బహిరంగ క్షమాపణలు చెప్పాలి
- మీడియా ముందు జగన్‌ను ఏకి పారేసిన వైఎస్ షర్మిల

మావిగన్‌కు తక్కువ ఖర్చు అయితే.. మూడు రాజధానులు ఎందుకన్నారు? జగన్ ఐదేళ్లు నిద్రపోయారా? మావిగన్ మీద మా వైఖరి అడుగుతున్నారు. ఎవరైనా జోక్ వింటే బిగ్గరగా నవ్వుతారు.. మా నవ్వే 'మావిగన్' మీదున్న అర్థం. అమరావతిపై కాంగ్రెస్ వైఖరి ఇప్పటికే స్పష్టంగా చెప్పాం.


7లో..

## రాష్ట్రపతి, ప్రధానులతో గవర్నర్ భేటీ



న్యూఢిల్లీ: తెలంగాణ గవర్నర్ శివప్రతాప్ శుక్లా శుక్రవారం ఢిల్లీలో రాష్ట్రపతి, ప్రధానులను కలుసుకున్నారు. తెలంగాణ గవర్నర్‌గా నియమితులు అయ్యాక ఆయన తొలిసారి ఢిల్లీ పర్యటనకు వెళ్లారు. రాష్ట్రపతి భవన్‌లో రాష్ట్రపతి ముర్మును కలసారు. తనను గవర్నర్‌గా నియమించి పనచేసే అవకాశం ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ప్రధాని మోడీతో కూడా ఆయన భేటీ అయ్యారు. ఈ సందర్భంగా మోడీ గవర్నర్‌కు అభినందనలు తెలిపారు.

# కాళేశ్వరాన్ని రెండేళ్లుగా ఎందుకు నానబెట్టారు



హైదరాబాద్: కాళేశ్వరాన్ని వినియోగంలోకి తేవాలని ప్రభుత్వం నిర్ణయించడాన్ని స్వాగతిస్తున్నట్లు తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత అన్నారు. రెండున్నరేళ్లు దారుణంగా వ్యవహరించి పంటలు ఎండబెట్టారని ఆరోపించారు. ఇప్పటికే ఈ న ఇర్ణయం తీసుకుని ఉంటే రైతులకు మేలు జరిగి ఉండేదని అన్నారు. హైదరాబాద్‌లో కవిత మీడియాతో మాట్లాడుతూ..కమిషన్ల కోసమే ఇప్పుడు కాళేశ్వరానికి మరమ్మతులు అంటున్నారని మండిపడ్డారు. మున్సిపల్, అర్బన్ ఫారెస్ట్రీలో తీవ్రమైన అవినీతి జరుగుతోందన్నారు. రియల్ ఎస్టేట్ కోసం ఫ్యూచర్ సిటీ పేరుతో హైదరాబాద్‌కు నష్టం చేయవద్దని కోరారు. అలాగే జీహెచ్‌ఎంసీలో తీవ్ర అవినీతి జరుగుతోందని కవిత ఆరోపించారు. అనేక గ్రామాలు జీహెచ్‌ఎంసీ పరిధిలో కలిసినా సరైన అభివృద్ధి జరగడం లేదని విమర్శించారు. హెచ్‌ఎండీఏ పరిధిలో 35 వేల కోట్ల రూపాయల విలువైన ప్రభుత్వ భూములను అమ్మకానికి పెట్టారని తెలిపారు. ఆ మొత్తాన్ని హైదరాబాద్ అభివృద్ధికి ఉపయోగించలేదని కవిత ఆరోపించారు. హెచ్‌ఎండీఏకు చైర్మన్‌గా, వైస్ చైర్మన్‌గా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉన్నారని గుర్తు చేశారు. 2017 నుంచి 2021 వరకు 480 కోట్ల రూపాయల పనులను నామినేషన్ పద్ధతిలో కాంట్రాక్టులు ఇచ్చారని కవిత తెలిపారు. రేవంత్ రెడ్డి సీఎం అయిన తర్వాత మరో 1,140 కోట్ల రూపాయలను అదే పద్ధతిలో కాంట్రాక్టులు ఇచ్చారని వెల్లడించారు. ఇది ఆర్థిక శాఖ నిబంధనలకు వ్యతిరేకమని చెప్పుకొచ్చారు. రూ.50 కోట్ల టెండర్ వేస్తే దాదాపు 50 శాతం తిరిగి ప్రభుత్వానికి ఆదాయం వచ్చే అవకాశం ఉంటుందని.. కానీ నామినేషన్ పద్ధతిలో ఇలాంటి లాభం లేకపోవడం అవినీతికి దారితీస్తోందని ఆరోపించారు. నర్సరీ డిపార్ట్‌మెంట్‌లో పని చేస్తున్న 6 వేల మంది స్కిల్డ్ లేబర్‌కు 23,800 రూపాయలు ఇవ్వాల్సి ఉందని కవిత తెలిపారు. ఔటర్ రింగ్ రోడ్డు వ్యవహారంలో ఒక కంపెనీపై సీఎం రేవంత్ రెడ్డి సిట్ వేయించారని.. తర్వాత ఏమైందో తెలియాలని ప్రశ్నించారు. ఔటర్ రింగ్ రోడ్డులో గత ప్రభుత్వం ఇచ్చిన కాంట్రాక్టును రేవంత్ రెడ్డి సిఎం అయ్యాక కూడా కొనసాగిస్తున్నారని విమర్శించారు. దీనిపై ఆరోపణలు చేసిన రేవంత్ దీనిని ఎలా కొనసాగిస్తారని అన్నారు. ప్లానింగ్ డిపార్ట్‌మెంట్‌పై ముఖ్యమంత్రి దృష్టి పెడుతున్నారని.. సీఎం దగ్గర బ్యాగులు మోసే వ్యక్తి చెప్పినట్టు మాత్రమే పనులు జరుగుతున్నాయని కవిత ఆరోపించారు. జీహెచ్‌ఎంసీ అంటే గుంపు మేస్త్రి పాలనలో జరుగుతున్న మహా అవినీతి అని వ్యాఖ్యానించారు. అవినీతి కోసమే సీఎం 'ఫ్యూచర్ సిటీ' అంటున్నారని కవిత అన్నారు. నెల 25వ తేదీన పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా 21 కమిటీలు వేశామని కవిత చెప్పారు. 500 మంది వలంటీర్లు సేవలు అందిస్తారని తెలిపారు. మహిళా బిల్లు అమలు కాకపోవడంతో 12 రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో మహిళలు నష్టపోయారని చెప్పారు. 2027 జనగణన తర్వాత మహిళా రిజర్వేషన్లు అమలు చేస్తే న్యాయం జరుగుతుందని అభిప్రాయపడ్డారు. బీసీ రిజర్వేషన్లు అమలు చేయాలని కోరుతున్నట్లు చెప్పారు. ధర్మపురి అరవింద్‌లో పురుష అహంకారం కనిపిస్తోందని.. ప్రజలు ఆయన్ను ఎప్పుడో మర్చిపోయారని కవిత వ్యాఖ్యానించారు. తెలంగాణ ప్రజల పక్షాన పోరాటం చేస్తున్నాను... ఎవరో చెప్తే పార్టీ పెట్టే స్థాయిలో లేను' అని కవిత స్పష్టం చేశారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న మోసాలను కేరళం
ప్రజల దృష్టికి తీసుకెళ్లాలని తాము వీడియో రిలీజ్ చేశామని కల్వకుంట్ల కవిత పేర్కొన్నారు.

# పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలపై కాంగ్రెస్ ఫోకస్



న్యూఢిల్లీ:జాతీయ రాజకీయాల్లో రాబోయే మార్పులు, కేంద్ర ప్రభుత్వ వ్యూహాలను తిప్పికొట్టే దిశగా కాంగ్రెస్ అగ్రనాయకత్వం సమాలోచనలు చేసింది. ముఖ్యంగా పార్లమెంటు ప్రత్యేక సమావేశంలో అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చించారు. మహిళా బిల్లు, సీట్లు పెంపుదల వంటి రెండు అంశాలపై వ్యూహాత్మకంగా ఉండాలని నిర్ణయించారు. దేశ రాజధాని ఢిల్లీ ఇందిరాభవన్‌లో కాంగ్రెస్ వర్కింగ్ కమిటీసమావేశం అత్యంత ప్రాధాన్యం సంతరించుకుంది. కేంద్ర ప్రభుత్వం త్వరలో నిర్వహించనున్న పార్లమెంటు ప్రత్యేక సమావేశాల నేపథ్యంలో ప్రధాన ప్రతిపక్షంగా అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చించేందుకు ఈ భేటీని ఏర్పాటు చేసినట్లు సమాచారం. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే అధ్యక్షతన ఈ కీలక సమావేశం ప్రారంభమైంది. ఈ భేటీకి కాంగ్రెస్ పార్టీకి చెందిన అగ్రనేతలు, వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులు హాజరయ్యారు. అనారోగ్య కారణాల దృష్ట్యా సోనియా గాంధీ, సీనియర్ నేత పి. చిదంబరం వర్చువల్‌గా పాల్గొన్నారు. రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, కేసీ వేణుగోపాల్, జైరాం రమేశ్, సల్మాన్ ఖుర్షీద్, అంబికా సోనీ, సచిన్ పైలట్, భూపేశ్ బగేల్ తదితరులు ప్రత్యక్షంగా హాజరయ్యారు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, కర్ణాటక సీఎం సిద్ధరామయ్య, హిమాచల్ ప్రదేశ్ సీఎం సుఖ్వీందర్ సింగ్ సుక్కు ఈ సమావేశంలో పాల్గొని తమ రాష్ట్రాల నివేదికలను సమర్పించారు. కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక పార్లమెంట్ సమావేశాలను ప్రకటించిన నేపథ్యంలో కాంగ్రెస్ ప్రధానంగా ఈ క్రింది అంశాలపై తన వాణిని వినిపించాలని నిర్ణయించింది.చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించే బిల్లుపై కాంగ్రెస్ పార్టీ స్పష్టమైన వైఖరిని ఖరారు చేయనుంది. ఓబీసీ మహిళలకు ఉప కోటా కల్పించాలనే డిమాండ్‌పై కూడా చర్చించారు. 2026 తర్వాత జరగనున్న నియోజకవర్గాల పునర్విభజన వల్ల దక్షిణాది రాష్ట్రాలకు జరిగే అన్యాయంపై సీఎంలు రేవంత్ రెడ్డి, సిద్ధరామయ్య తమ వాదనలు వినిపించారు. అంతర్జాతీయంగా నెలకొన్న ఉద్రిక్తతలు, భారతదేశంపై వాటి ప్రభావం, భారత్ అనుసరిస్తున్న విదేశాంగ విధానంపై చర్చించారు. కేవలం మూడు రోజుల పాటు జరగనున్న పార్లమెంటు ప్రత్యేక సమావేశాల్లో కేంద్ర ప్రభుత్వం తీసుకురాబోయే బిల్లులను ఎలా అడ్డుకోవాలి లేదా చర్చలో ఎలా పైచేయి సాధించాలనే అంశంపై సభ్యులకు కాంగ్రెస్ అగ్రనేతలు దిశానిర్దేశం చేశారు. రాబోయే సార్వత్రిక ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని నరేంద్రమోదీ ప్రభుత్వం అనూహ్యంగా ప్రత్యేక సమావేశాలను పిలవడంతో ఈ అఖిల భేటీకి ప్రాధాన్యం సంతరించుకుంది. ముఖ్యంగా తెలంగాణ వంటి రాష్ట్రాల్లో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, పార్టీ బలోపేతంపై సీఎం రేవంత్‌రెడ్డి సీడబ్ల్యూసీ సమావేశంలో కీలక ప్రసంగం చేసే అవకాశం ఉంది. సీడబ్ల్యూసీ సమావేశంలో ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రత్యేక పార్లమెంట్ సమావేశాలు ఎన్నికల ప్రయోజనాల కోసమేనని చెప్పారు. ఇప్పటివరకు కేంద్ర ప్రభుత్వం నుంచి అధికారికంగా ఎటువంటి ప్రతిపాదన కాంగ్రెస్ ముందుకు రాలేదని అన్నారు. మహిళా రిజర్వేషన్ల విషయంలో కాంగ్రెస్ కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. హైదరాబాద్‌లో జరిగిన సీడబ్ల్యూసీ సమావేశంలోనే మహిళా రిజర్వేషన్లపై స్పష్టతని ఇచ్చామని, కేంద్రాన్ని డిమాండ్ కూడా చేశామని ప్రస్తావించారు. వెస్ట్ బెంగాల్, తమిళనాడు ఎన్నికలు జరుగుతున్న వేళ హఠాత్తుగా మహిళా రిజర్వేషన్ల బిల్లు సవరణ , పునర్విభజన చట్టం సవరణ బిల్లులను తెరపైకి తీసుకువచ్చారని విమర్శించారు. అసెంబ్లీ ఎన్నికలు పూర్తయ్యాక అఖిలపక్ష సమావేశం పెట్టాలని పార్లమెంటులో ప్రతిపక్ష పార్టీలన్నీ కోరాయని గుర్తుచేశారు.

# అన్నా.. నన్ను దేవుడే పంపిండు...



గజ్వేల్: బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్‌ను మాజీ మంత్రి టి. జీవన్ రెడ్డి శుక్రవారం మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా జీవన్‌రెడ్డి కేసీఆర్‌ను పలకరిస్తూ భావోద్వేగానికి లోనయ్యారు. ' అన్నా.. నన్ను దేవుడే పంపిండు. మీతో కలిసి పని చేయమని' అంటూ కేసీఆర్‌ను ఆప్యాయంగా ఆలింగనం చేసుకున్నారు. ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వైఖరిని నిరసిస్తూ కాంగ్రెస్‌కు రాజీనామా చేసిన జీవన్ రెడ్డి , కుమారులు, జగిత్యాల జడ్పీ మాజీ చైర్ పర్సన్ వసంత సురేశ్ దంపతులు కేసీఆర్‌ను కలిసినవారిలో ఉన్నారు. ఈ సందర్భంగా ఇరువురు పలు అంశాలపై చర్చించారు. తాజా రాజకీయాలు, కాంగ్రెస్ తీరును ఆయన కెసిఆర్‌తో పంచుకున్నారు. ఈ సందర్భంగా ఎర్రవెల్లిలోని కేసీఆర్ నివాసానికి తొలిసారి వచ్చిన జీవన్ రెడ్డిని పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రులు కొప్పుల ఈశ్వర్, గంగుల కమలాకర్, ప్రశాంత్ రెడ్డి, ఎమ్మెల్సీ ఎల్ రమణ, ఎమ్మెల్యే డా. కె.సంజయ్, మాజీ ఎంపీ జోగినపల్లి సంతోష్ కుమార్, మాజీ ఎమ్మెల్యే కె. విద్యాసాగర్ రావు, పార్టీ నేతలు గ్యాదరి బాలమల్లు, మారెడ్డి శ్రీనివాస్ రెడ్డి, రాగిడి లక్ష్మారెడ్డి తదితరులు ఆయనకు పుష్పగుచ్ఛాలు అందజేసి స్వాగతం పలికారు.' తెలంగాణకు నష్టం జరుగుతున్న సమయంలో మీతో కలిసి పనిచేయాల్సిన అవసరమున్నదని, మీతో కలిసి పనిచేయమని దేవుడే నన్ను మీదగ్గరికి పంపించిండు. చాలా గ్యాప్ తర్వాత ఇన్నాళ్ల కైనా మీతో కలిసిపనిచేసే అవకాశం రావడం సంతోషంగా ఉంది' అంటూ మనసులోని మాటను వ్యక్తం చేశారు. ఈ సంధ్బంగా జీవన్‌రెడ్డిని కేసీఆర్ సన్మానించారు. జీవన్ రెడ్డి కూడా కెసిఆర్‌కు శాలువా కప్పి సన్మానించారు. కాంగ్రెస్ పార్టీలో సీనియర్ నేతగా ఉండి, తెలంగాణ తనానికి దర్పణంగా నిలిచే జీవన్ రెడ్డి బీఆర్ఎస్‌లో చేరడం, కేసీఆర్‌ను 'అన్నా' అని సంబోధిస్తూ భావోద్వేగానికి లోనవ్వడం చూస్తుంటే.. రాబోయే రోజుల్లో రాష్ట్ర రాజకీయాల్లో పెను మార్పులు సంభవించబోతున్నాయని స్పష్టమవుతోంది. ముఖ్యంగా ఉత్తర తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీకి ఈ చేరిక ఒక పెద్ద ఊతమివ్వనుంది.

# అధ్వాన్నంగా ప్రభుత్వ పాఠశాలలు

హైదరాబాద్: అసమర్థ కాంగ్రెస్ పాలనలో తెలంగాణలోని ప్రభుత్వ పాఠశాలలో ప్రతి వారం ఒక బిడ్డ చనిపోతుందని బీఆర్ఎస్ నాయకుడు ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు.
కాంగ్రెస్ ప్రభుత్వ పాలనపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజా పాలన పేరుతో అధికారంలోకి వచ్చిన రేవంత్ సర్కార్ ప్రజల ఉసురు తీసుకుంటుందని మండిపడ్డారు. రాష్ట్రంలో ప్రతి వారం ఒక ఆటో డ్రైవర్, ఆరుగురు రైతులు ఆత్మహత్య చేసుకుంటున్నారన్నారు. ప్రతి వారం 17 పాఠశాలలు మూత పడుతున్నాయి. కానీ ప్రతిరోజూ కాంగ్రెస్ పాలకులు రూ.25 కోట్లు వాళ్ల జేబుల్లో వేసుకుంటున్నారని విమర్శించారు. రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి 373 ఎకరాల భూమిని నాదర్‌గుల్‌లో కబ్జా చేశారు. స్థానిక రైతులను ముప్పు తిప్పలు పెడుతున్నారు. అందుకే ప్రజలందరు మళ్లీ కేసీఆర్ ముఖ్యమంత్రి కావాలని కోరుకుంటున్నారని తెలిపారు. అవినీతి కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పి బీఆర్ఎస్‌ను గెలిపించాలని పిలుపునిచ్చారు.

# ఏదుల రిజర్వాయర్ భూసేకరణ కోసం ఎంతో కష్టపడ్డా

**మాజీ మంత్రి సింగరెడ్డి నిరంజన్ రెడ్డి**

హైదరాబాద్:ఏదుల రిజర్వాయర్ భూసేకరణ కోసం తాను ఎంతో కష్టపడ్డానని, భూమి ఇవ్వాలని రైతుల కాళ్లు మొక్కుతా అని విజ్ఞప్తి చేసినట్లు మాజీ మంత్రి సింగరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..పాలమూరు-రంగారెడ్డిలో భాగమైన ఏదుల రిజర్వాయర్ భూసేకరణ కోసం నేనొక్కడినే 73 సార్లు వెళ్లి రైతులను కలిశానని గుర్తు చేశారు. ప్రతిసారి వెళ్లి రైతులతో ఓపికతో కూర్చొని రైతులకు నచ్చజెప్పాను. ఒక్కో సందర్భంలో రాత్రి 10 అయ్యేది అన్నారు. వలస పోయిన పాలమూరుకు నీళ్లు వస్తే బాగు పడుద్దని, రైతులకు విజ్ఞప్తి చేసి కాళ్లు మొక్కుతానని విజ్ఞప్తి చేసి భూసేకరణ చేయించానని పేర్కొన్నారు. అంత ఓపికగా కూర్చుంటే రైతులు భూములు ఇచ్చారు. అది వదిలేసి నేను భూములు తీసుకుంటా రైతులు ఏంత? వాళ్లు కూర్చొని ఏం చేస్తారు అని ఎమ్మెల్యే మేఘా రెడ్డి అంటే కుదరదు. ఆయన తాత వచ్చినా రైతుల భూములు లాక్కొని ప్రాజెక్ట్ కట్టలేరన్నారు. లగచర్లలో భూములు తీసుకుంటే రేవంత్ రెడ్డికే లాగులు తడిచేటట్లు చేశారు అక్కడి రైతులు. అలాగే రైతుల తరఫున బీఆర్ఎస్ ఆధ్వర్యంలో పోరాడుతామన్నారు.ం

# మరోమారు షాకిచ్చిన పసిడి ధర

**ఏకంగా రూ.1,520 పెరుగుదల**



న్యూఢిల్లీ పసిడి ప్రియులకు మరోసారి షాకిస్తూ బంగారం, వెండి ధరలు భారీగా పెరిగాయి. అంతర్జాతీయ పరిణామాల నేపథ్యంలో దేశీయ మార్కెట్‌లో పసిడి పరుగు కొనసాగుతోంది. తాజాగా 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధరపై ఏకంగా రూ.1,520 పెరగడంతో, ప్రస్తుతం రూ.1,53,000 మార్కుకు చేరుకుంది. 22 క్యారెట్ల పసిడి ధర కూడా రూ.1,400 మేర ఎగబాకి, 10 గ్రాముల ధర రూ.1,40,250 వద్ద కొనసాగుతోంది. పసిడితో పాటే వెండి కూడా అదే స్థాయిలో దూసుకుపోతోంది. కిలో వెండి ధరపై ఏకంగా రూ.5,000 పెరగడంతో ప్రస్తుత ధర రూ.2,65,000కి చేరింది. వరుసగా పెరుగుతున్న ఈ ధరలతో సామాన్యులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# మహిళా బిల్లుతో పాటు..సమాజ రుగ్మతలపైనా చర్చించాలి !

భారతదేశం స్వాతంత్ర్యం సముపార్జించి 80వ ఏట అడుగిడబోతున్నాం. సాధించిన విజయాలకన్నా అపజయాలే ఎక్కువగా చర్చించుకోవాలి. దేశంలో నేటికి సరైన విద్యావైద్యం అందడం లేదు. పేదలు పేదలుగానే జీవిస్తున్నారు. గృహవసతి అందని ద్రాక్షగా మారింది. విద్య డబ్బున్న వారికే అందుబాటులో ఉంది. విద్యకోసం మధ్యతరగతి, పేదలు అప్పులు చేయాల్సి వస్తోంది. సరైతన వైద్యం అందుబాటులోకి రావడం లేదు. కనీసం జిల్లాకో మంచి కార్పోరేట్ తరహా ఆస్పత్రి కట్టలేకపోయారు. ఫీజు రియంబర్స్‌మెంట్, ఆరోగ్యశ్రీ లాంటి పథకాలకు వేలకోట్లు వెచ్చిస్తున్న ప్రభుత్వాలు సొంతంగా ఆస్పత్రులను నిర్మించలేక పోతున్నాయి. అన్నింటికి మించి గంజాయి, డ్రగ్స్ విచ్చలవిడిగా వాడేస్తున్నారు. అత్యాచారాలకు లెక్కేలేదు. మహిళల భద్రత డొల్ల అని చెప్పకతప్పదు. అమ్మాయిల అపహరణ కేసులు పెరుగుతున్నాయి. సమజాన్ని పట్టిపపీడిస్తున్న ఈ సమస్యలపై నిరంతరం చర్చించాలి. నిర్మూలనకు చర్యలు తీసుకోవాలి. ఈ క్రమంలో మహిళల రిజర్వేషన్లను ముందుకు తీసుకెళ్లే ముఖ్యమైన బిల్లుపై చర్చించేందుకు, ఆమోదిం చేందుకు ఏప్రిల్ 16న పార్లమెంటు సమావేశం కానుంది. దీనికి చట్టబద్ధత కల్పించడం ద్వారా చట్టసభల్లో మహిళలకు 33శాతం రిజర్వేషన్లు అమలు కానున్నాయి. దీంతో ఎంతోకాలంగా ఎదురు చూస్తున్న మహిళా రిజర్వేషన్ల క ల సాకారం కానుంది. 2029 ఎన్నికల నుంచి ఇది అమల్లోకి రానుంది. భారత్‌లోని కోట్లాది మహిళల ఆకాంక్షలకు ఇది ప్రతిబింబంగా చూడాలి. మహిళలు అభివృద్ధి సాధించినప్పుడే సమాజం పురోగమి స్తుందనే మన సుదీర్ఘ నాగరికతా స్ఫూర్తికి ఇది నిదర్శనం. దేశ జనాభాలో దాదాపు సగం మంది మహిళలే ఉన్నా వారికి ఇన్నాళ్లూ చట్టసభల్లో తగిన ప్రాతినిధ్యం దక్కలేదు. ఈ దేశానికి వారు అందిస్తున్న సేవలు అపారమైనవే కాదు... అమూల్యమైనవి. కూడా. అయినా ఇంకా చిన్నచూపు చూస్తూనే ఉన్నారు. పిల్లను క నే యంత్రాలుగా భావిస్తున్నారు. నిజానికి ప్రతిరంగంలోనూ మహిళలు సాధిస్తున్న అద్భుతమైన విజయాలకు ఎందరో దిక్సూచిగా నిలిచారు. శాస్త్ర, సాంకేతిక రంగాల నుంచి ఔత్సాహిక పారిశ్రామిక రంగం వరకు, క్రీడల నుంచి రక్షణ బలగాల వరకు, సంగీతం నుంచి లలితకళల వరకు దేశాభివృద్ధిలో మహిళలే అగ్రగామిగా ఉన్నారు. కొన్నేళ్లుగా చేసిన ప్రయత్నాలు స్త్రీ సాధికారత దిశగా అనుకూల వాతావరణాన్ని సృష్టించాయి. చదువుకునేందుకు విస్తృతంగా పెరిగిన అవకాశాలు, మెరుగైన ఆరోగ్య సేవలు, విస్తరించిన ఆర్థిక సమ్మిళితత్వం, అందుబాటులోకి వచ్చిన ప్రాథమిక అవసరాలు..ఆర్థిక, సామాజిక కార్యక్రమాల్లో మహిళల భాగస్వామ్యాన్ని విస్తృతం చేశాయి. అయినప్పటికీ.. సమాజంలో మహిళలు పోషిస్తున్న పాత్రకు అనుగుణంగా రాజకీయ రంగంలో, శాసనసభల్లో వారికి తగు ప్రాతినిధ్యం లభించలేదు. ఇది దురదృష్టకరం అని చెప్పుకోవాలి. దాదాపు 80 ఏళ్ల స్వాతంత్ర్యానంతరం ఇప్పుడు ఈ కల సాకారం కాబోతున్నది. పరిపాలనలో, నిర్ణయాధికారంలో మహిళలు భాగస్వాములైతే.. వారిదైన ఆలోచనలనూ, అనుభవాలనూ జోడించడం ద్వారా ప్రజోపయోగ చర్చలు, పాలనా సామర్థ్యం మరింత మెరుగవు తాయనడంలో సందేహం లేదు. రిజర్వేషన్ల బల్లు ఆఆమోదం దక్కాక రానున్న అంటే... 2029లో లోక్‌సభ, వివిధ రాష్ట్రాల శాసనసభలకు ఎన్నికలు జరిగే నాటికి మహిళా రిజర్వేషన్లను అమలుచేయడం ఇక అనివార్యం కానుంది. ప్రజాస్వామ్య వ్యవస్థలో మహిళలకు దక్కాల్సిన ప్రాధాన్యాన్ని అందించేందుకు గత ప్రభుత్వాలు కూడా దశాబ్దాలుగా తమవంతు ప్రయత్నం చేస్తూ వచ్చాయి. కమిటీలు ఏర్పాటయ్యాయి. ముసాయిదా బిల్లులను ప్రవేశపెట్టారు. కానీ అవేవీ కార్యరూపం దాల్చలేదు. అయినప్పటికీ... చట్టసభల్లో మహిళల ప్రాతినిధ్యం పెరగాలన్న అంశంలో విస్తృత ఏకాభిప్రాయం వ్యక్తం అయింది. ఈ ఏకాభిప్రాయ స్ఫూర్తితోనే 2023 సెప్టెంబరులో నారీ శక్తి వందన్ అధీనియంను పార్లమెంటు ఆమోదించింది. భారత చరిత్రలో ఇదో సువర్ణాధ్యాయంగా చెప్పుకోవాలి. మహిళలను శక్తివంతంగా ఎదగడానికి ఇదో ప్రయత్నంగా చూడాలి. వారికి సమున్నత గౌరవం ఇచ్చే చర్యగా భావించాలి. మహిళలకు రిజర్వేషన్లు కల్పించే ఈ అవకాశం మన రాజ్యాంగ స్ఫూర్తికి నిదర్శనంగా చూడాలి. ఓ రకంగా ప్రపంచ దేశాలతో పోలిస్తే మనం ఎంతో ముందున్నామని చెప్పుకోవాలి. ఆచరణాత్మక రూపంలో సమానత్వానికి ప్రాతినిధ్యం ఉన్న సమాజాన్ని నిర్మించాలన్న మన రాజ్యాంగ నిర్మాతల ఆకాంక్షలను నెరవేర్చడంలో భాగంగా చేపడుతున్న ఈ ప్రయత్నం నిజంగా అభినందించదగ్గదే. శాసనవ్యవస్థల్లో మహిళల పాత్రను బలోపేతం చేయడం అంటే వారిని మనం గౌరవించుకోవడమే. వారి శక్తిని దేశానికి ఉపయోగించడమే అవుతుంది. ఒక ఇంటిని ఎలా అయితే మహిళ నిర్మిస్తుందో, దేశ భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ప్రతి మహిళకు సమాన భాగస్వామ్యాన్ని అందించే సమాజాన్ని నిర్మించడంలో మనమంతా అవకాశం ఇవ్వాలి. నిజానికి ఇది ఎప్పుడో జరగాల్సిన సత్కార్యం. మహిళల ప్రాతినిధ్యాన్ని ముందుకు తీసుకెళ్లడంలో ఇప్పటికే జాప్యం జరిగింది. శాసన వ్యవస్థల్లో మహిళల భాగస్వామ్యాన్ని పెంపొందించాల్సిన అవసరాన్ని దశాబ్దాల కిందటే గుర్తించినా అడుగు ముందుకు వేయలేదు. ఈ అంశంపై చర్చించారు తప్ప చట్టం చేయలేదు. జనాభాలో సగ భాగంగా ఉన్న వారి ఆకాంక్షలను మన శాసన వ్యవస్థలు ప్రతిబింబించాల్సిన అవసరం ఉంది. మహిళా రిజర్వేషన్ బిల్లుకు లభించే ఆమోదంలో విస్తృత ఏకాభిప్రాయం ముఖ్యం. ఇక్కడ శశభిషలకు తావు లేకుండా ఏకగ్రీవంగా పార్లమెంట్ దీనిని ఆమోదించి తీరాలి. జాతీయ ప్రయోజనాలే పరమావధి అన్న సంకల్పంతో ముందుకు సాగాలి. భారతీయ మహిళల కోసం చేపడుతున్న ఈ ముఖ్యమైన కార్యక్రమానికి మద్దతు అందించాల్సి బాధ్యత అన్న పార్టీలకు ఉంది. ఇకపోతే ఇదే సందర్భంలో దేశాన్ని పట్టిపీడిస్తున్న కొన్న రుగ్మతలనైనా రూపుమాపేందుకు చర్చించాలి. దేశంలో వేళ్లూనుకు పోయిన కులవ్యవస్తపై చర్చంచాలి. కులాల వారీగా రిజర్వేషన్లు అనేవి ఉన్నా..కులాల ఉమ్ములాటలు ఆగడం లేదు. దేశ ప్రజలంతా సమానమే అన్న భావన రావాలంటే కుల వ్యవస్థను కూకటివేళ్లతో పెరికివేయాలి. ఈ విషయంపైనా ఇటీవల పలువురు ప్రముఖులు చర్చ లేవనెత్తారు. రాజకీయ పార్టీలు దూరదృష్టితో ఆలోచిస్తే..ఇదేమంత పెద్ద సమస్య కాబోదు.

# లెబనాన్‌లపై దాడుల్లో పౌరుల మృతిపై భారత్ ఆందోళన

న్యూఢిల్లీ: దేశ ఇంధన భద్రతను బలోపేతం చేసేందుకు కేంద్ర మంత్రులు గల్ఫ్ దేశాల్లో పర్యటిస్తున్నారని విదేశ్వాంగ శాఖ కార్యదర్శి రణ్‌ధీర్ జైస్వాల్ వెల్లడించారు. ఈ మేరకు ఖతార్‌తో ఒప్పందం చేసుకొనేందుకు చర్చలు కొనసాగుతున్నాయన్నారు. అదే సమయంలో పొరుగు దేశాల ఇంధన అవసరాలనూ తీర్చడానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. రెండు వారాల క్రితం భారత్.. శ్రీలంకకు 38 మెట్రిక్ టన్నుల పెట్రోలియం ఉత్పత్తులను సరఫరా చేసినట్లు వెల్లడించారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఆదేశాల మేరకు దేశ ఇంధన భద్రతను పటిష్టం చేసేందుకు మంత్రులు గల్ఫ్ దేశాల్లో పర్యటిస్తున్నారని చెప్పారు. విదేశాంగ మంత్రి ప్రస్తుతం మారిషస్‌లో ఉన్నారని, అక్కడి నుంచి 11,12 తేదీల్లో యూఏఈలో పర్యటిస్తారని తెలిపారు. భారత్-యూఏఈ సంబంధాల బలోపేతంపై అక్కడి నాయకులతో చర్చిస్తారని అన్నారు. పెట్రోలియం మంత్రి సైతం ప్రస్తుతం ఖతార్‌లో పర్యటిస్తున్నట్టు చెప్పారు. భారత్‌కు నమ్మకమైన ఇంధన సరఫరాదారుగా ఉన్న ఖతార్ సైతం భారత్‌తో ఇందన సహకారానికి కట్టుబడి ఉన్నట్టు తెలిపిందని వివరించారు. ప్రస్తుత ఉద్రిక్తతల నేపథ్యంలో అంతర్జాతీయ సముద్ర జలాల్లో చిక్కుకుపోయిన భారత నావికులను సురక్షితంగా స్వదేశానికి తీసుకుని రావడానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. దేశంలో ఎల్‌పీజీ, పెట్రోల్ ఇతర ఇంధన నిల్వలకు ఎటువంటి కొరతా లేదని పెట్రోలియం, సహజ వాయువుల మంత్రిత్వ శాఖ జాయింట్ సెక్రటరీ సుజాత శర్మ పేర్కొన్నారు. పెట్రోల్ బంకులలో తగినంత నిల్వలు ఉన్నాయని.. ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలిపారు. గృహ వినియోగ ఎల్‌పీజీ సిలిండర్ల సరఫరా సాధారణంగానే ఉందన్నారు. ఇకపోతే లెబనాన్‌పై ఇజ్రాయెల్ జరుపుతున్న వైమానిక దాడులపై భారత్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. ఈ దాడుల్లో పెద్ద సంఖ్యలో పౌరులు మరణించినట్టు వస్తున్న వార్తలు ఆందోళన కలిగిస్తున్నట్టు భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ పేర్కొంది. ఉద్రిక్తలు తగ్గించి సంయమనం పాటించాలని కోరింది. అంతర్జాతీయ చట్టాల గౌరవం, పౌరుల రక్షణ అత్యంత ముఖ్యమని స్పష్టం చేసింది. అమెరికా, ఇరాన్ మధ్య రెండు వారాల కాల్పుల విరమణ ఒప్పందం అమల్లోకి వచ్చినప్పటికీ లెబనాన్‌పై ఇజ్రాయెల్ దాడులు కొనసాగిస్తోంది. లెబనాన్ ఈ ఒప్పందం పరిధిలోకి రాదని ఇజ్రాయెల్ వాదిస్తోంది. లెబనాన్‌పై దాడులు ఆపకుంటే అమెరికాతో శాంతి చర్చల నుంచి వైదొలుగుతామని ఇరాన్ హెచ్చరిస్తోంది.'లెబనాన్‌పై దాడుల్లో పెద్దసంఖ్యలో పౌరులు మరణించినట్టు వస్తున్న వార్తలు ఆందోళన కలిగిస్తున్నాయి. యూఎన్‌ఐఎఫ్‌ఐఎల్‌కు ట్రూప్ కంట్రిబ్యూటింగ్ దేశంగా లెబన్‌నాన్‌లో శాంతి, భద్రతలకు భారత్ ఎంతో వెచ్చిస్తోంది. జరుగుతున్న పరిణామాలు మాత్రం ఆందోళన కలిగిస్తున్నాయి. పౌరుల రక్షణ, అంతర్జాతీయ చట్టాలు, దేశాల సౌర్వభౌమాధికారాన్ని గౌరవించాలని కోరుతున్నాం . భారతదేశం ఎప్పుడూ పౌరుల భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇస్తుంది. లెబనాన్‌లోని భారత పౌరుల భద్రతను అక్కడి ఇండియన్ ఎంబసీ ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తోంది' అని విదేశాంగ శాఖ కార్యదర్శి రణ్‌ధీర్ జైశ్వాల్ మీడియా సమావేశంలో తెలిపారు. పశ్చిమాసియాలో పరిస్థితులను జాగ్రత్తగా గమనిస్తున్నామని, గల్ఫ్ ప్రాంతాల్లోని దేశాలతో ఎప్పటికప్పుడు సంప్రదింపులు సాగిస్తున్నామని జైశ్వాల్ తెలిపారు.

# కేబుల్ జర్నలిస్టులకు అక్రిడేషన్లు

హైదరాబాద్: కేబుల్ న్యూస్ ఛానల్ జర్నలిస్టులు రాష్ట్ర,జిల్లా స్థాయి అక్రిడిటేషన్ కార్డులు పొందటానికి వెంటనే దరఖాస్తు చేసుకోవాలని సమాచార మరియు పౌర సంబంధాల శాఖ కమిషనర్ సి హెచ్ ప్రియాంక ఒక ప్రకటనలో తెలిపారు. హైదరాబాద్ నగర కేంద్రంగా స్టూడియోలు కలిగి, స్థానికంగా, జిల్లాలలో ప్రసారాలు అందించే చానళ్ళు రాష్ట్ర,జిల్లా స్థాయిలో కార్డులు పొందటానికి, జిల్లా స్థాయిలో స్టూడియోలు కలిగిన వారు ఆయా జిల్లాల్లో కార్డులు పొందటానికి నేరుగా ఈ నెల 17 వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలని ఆమె సూచించారు. దరఖాస్తులో ఛానల్ పేరు మరియు స్టూడియో అడ్రస్ తో పాటు, ఎమ్ ఐ బి సర్టిఫికెట్, లేబర్ లైసెన్స్, ఎం ఎస్ ఓ లతో చేసుకున్న ఛానల్ ప్లేస్మెంట్ అగ్రిమెంట్ల కాపీలను జతచేసి దరఖాస్తు చేసుకోవాలని స్పష్టం చేశారు.అర్హత గల ఛానళ్లకు రాష్ట్ర మరియు జిల్లా స్థాయిలో అక్రిడేషన్స్ జారీ చేయబడతాయని వివరించారు.

# పేదల ప్రభుత్వంపై ప్రతిపక్షాల బురద రాజకీయం

ఖమ్మం: ప్రతిపక్షానికి చెందిన కొంతమంది వారికి అంటిన బురదని అధికార పార్టీకీ, అధికార పార్టీ నాయకులకు అంటించాలని చూస్తున్నారని ఎవరు ఎన్ని కారుకూతలు కూసినా భవిష్యత్తు లో ఇందిరమ్మ ప్రభుత్వంని ప్రజలు దీవించడానికి సిద్ధంగా ఉన్నారని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. శుక్రవారం నాడు ఖమ్మం జిల్లా కూసుమంచి మండలం చేగొమ్మలో 1.52 కోట్లతో నిర్మించిన ప్యాక్స్ గోదాములను ప్రారంభించారు. అలాగే మండలంలో 191 మంది లబ్దిదారులకు మంజూరైన రూ. 58.58 లక్షల విలువైన చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఎవరు ఎన్ని అవాకులు చవాకులు పేలిన ఈ ప్రభుత్వం పేదవారికి అండగా ఉంటుందన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా రైతులు పండించిన ప్రతి గింజను కొనుగోలు చేస్తామని ధాన్యం కొన్న వారం రోజుల్లోనే రైతుల ఖాతాలో నగదు జమ చేస్తున్నామని తెలిపారు. రైతును రాజు చేయడమే ప్రభుత్వ ప్రధాన సంకల్పమని పేర్కొన్నారు. కేవలం నాలుగు నెలల్లోనే రూ. 20,670 కోట్ల మేర రుణమాఫీ చేసి చరిత్ర సృష్టించామని ఏడాదికి ఎకరానికి రూ. 12 వేలు అందిస్తూ, సన్న వడ్లకు రూ. 500 బోనస్ ఇస్తున్నామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా కొత్త గా 3.80 లక్షల మందికి పాస్ పుస్తకాలను అందజేశామన్నారు. ధరణి తో రైతులు ఇబ్బందులు పడ్డారని దాన్ని బంగాళాఖాతంలో వేసి భూ భారతి తీసుకొచ్చామని తెలిపారు. అనంతరం వెంకటాపురంలో దేపంగి శ్రీకాంత్ నిర్మించుకున్న ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశంలో పాల్గొన్న మంత్రి.. అర్హులైన ప్రతి పేదవాడికి సొంతింటి కల నెరవేరుస్తామని హామీ ఇచ్చారు.

## అసంక్రమణ వ్యాధుల నిర్ధారణ ప్రత్యేక వైద్య శిబిరం

**అర్వపల్లి,ఏప్రిల్ 10,మన సాక్షి:**



మండల పరిధిలోని సూర్య నాయక్ తండ గ్రామపంచాయతీ కార్యాలయంలో ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా శుక్రవారం అర్వపల్లి ప్రాథమికఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించినట్లు డాక్టర్ బు ఖ్య నగేష్ నాయక్ తెలిపారు. అసంక్రమణ వ్యాధులు, రక్తపోటు మధుమేహం నోటి క్యాన్సర్ సర్వైకల్ క్యాన్సర్ కంటీ, చెవి ,ముక్కు, గొంతు పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేసినట్లు తెలిపారు. వేసవికాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ప్రజలకు వైద్య సిబ్బంది తెలియజేశారు. ఈ కార్యక్రమంలో , సర్పంచ్ నువ్వు నాతో, కృష్ణ నాయక్ సామాజిక ఆరోగ్య అధికారి, మాలోతు బిచ్చు నాయక్, సూపర్వైజర్ లలిత నర్సింగ్ ఆఫీసర్ కళమ్మ, వర్షిత, లావణ్య గ్రామపంచాయతీ కార్యదర్శి రాజశేఖర్ రెడ్డి, సరస్వతి ,శ్రీనివాస్, ఊర్మిళ వార్డు సభ్యులు ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు

## ఇంద్రయ్యను సన్మానించిన అడిషనల్ డిఆర్డీఓ

**తుర్కపల్లి,ఏప్రిల్ 10,మన సాక్షి:**



యాదాద్రి జిల్లాలో ఉపాధిహామీ పథకంలో అత్యధిక సంఖ్యలో కూలీలకు రోజు వారి అటెండెన్స్ ఎన్ ఎం ఎం ఎస్ యాప్ ద్వారా జిల్లాలో తుర్కపల్లి మండలం ఇబ్రాహింపురం గ్రామం మొదటి స్థానంలో విజయవంతంగా నమోదు చేసిన ఫీల్డ్ అసిస్టెంట్ గడిపే ఇంద్రయ్య ను కలెక్టరేట్ కార్యాలయంలో అడిషనల్ డిఆర్డీఓ సురేష్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఉపాధి హామీలో మరింత కృషితో సేవలు చేసి ఉన్నత స్థాయికి రావాలని అధికారులు, తుర్కపల్లి మండల ఎంపీడీఓ గీతారెడ్డి,ఇంద్రయ్యను అభినందించారు....

## కొనుగోలు కేంద్రాలను వెంటనే ఏర్పాటు చేయాలి

**అర్వపల్లి,ఏప్రిల్ 10,మన సాక్షి:**



యాసంగి సీజన్, ప్రారంభమై నెల రోజుల నుండి రైతులు వరి కోతలు ప్రారంభించి, వడ్లని కా ళ్ళల్లో, ఎండబెడుతున్నారని ప్రభుత్వం వెంటనే కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని తెలంగాణ రైతు సంఘం సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు మల్లూరు నాగార్జున రెడ్డి అన్నారు. శుక్రవారం అర్వపల్లి మండల కేంద్రంలోని కామ్రేడ్ మల్లు స్వరాజ్యం స్మారక భవనంలో జరిగిన రైతు సంఘం ఎన్నికలలో పాల్గొని మాట్లాడారు. జిల్లా కమిటీ సభ్యుడు శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ఎన్నికలలో అధ్యక్షులుగా రామన్నగూడెం గ్రామానికి చెందిన సంపత్ వెంకన్న, ప్రధాన కార్యదర్శిగా తిమ్మాపురం గ్రామానికి చెందిన ఎల్లంల ఐలయ్య తోపాటు మరో 9 మంది కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రైతులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై రైతు సంఘం ఆధ్వర్యంలో ప్రభుత్వానికి కనువిప్పు కలిగి విధంగా చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కొలిశెట్టి యాదగిరి రావు, శిగ వెంకన్న, దేవులపల్లి వీరారెడ్డి బొల్లం గోపయ్య మర్రి సైదులు, వీరస్వామి, పగిడిమర్రి శేఖర్ రావుల వెంకన్న పాల్గొన్నారు

## సీతారాంపురం సొసైటీ చైర్మన్ గా గుర్రాల సైదులు..!

**అర్వపల్లి,ఏప్రిల్ 10,మన సాక్షి:**



మండల పరిధిలోని సీతారాంపురం మత్య సహకార సొసైటీ చైర్మన్ గా గుర్రాల సైదులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శుక్రవారం స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయంలో జరిగిన సొసైటీ ఎన్నికలలో సైదులను చైర్మన్గా ఎన్నుకున్నారు. అదేవిధంగా ఉపాధ్యక్షుడిగా5 పోతరాజు శ్రీనివాస్ ముదిరాజును, కార్యదర్శిగా ఆరిగ వెంకన్న, ఎన్నికయ్యారు. డైరెక్టర్లుగా, గుర్రాల రవి, రాంబాబు, అంకిరెడ్డి ప్రవీన్, జానకమ్మ, ప్రశాంత్ అరిగ శ్రీను, లను ఎన్నుకున్నారు. నూతన కార్యవర్గానికి అర్వపల్లి గ్రామం సర్పంచ్ చిల్లంచర్ల విద్యాసాగర్, ధ్రువీకరణ పత్రాలను అందజేశారు, ఈ కార్యక్రమంలో సీతారాంపురం గ్రామం ముదిరాజ్ సొసైటీ సభ్యులు, యువకులు పాల్గొన్నారు

## దళారుల నుండి రైతులను కాపాడేందుకే కొనుగోలు కేంద్రాలు

**పెన్ పహాడ్,ఏప్రిల్ 10,మన సాక్షి:**



దళారుల భారీ నుండి రైతులను కాపాడేందుకే వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ తూముల భుజంగరావు అన్నారు. శుక్రవారం వివిధ గ్రామాలలో ప్రజా ప్రతినిధులు, అధికారులతో కలిసి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి వారు మాట్లాడుతూ..రైతులు తాము పండించిన పంటను అమ్ముకోవడానికి ఎక్కడికో వెళ్లాల్సిన అవసరం లేకుండా వారి గ్రామాల్లోనే కొనుగోలు సౌకర్యం కల్పించాలన్నదే మా ప్రభుత్వ ప్రధాన ఉద్దేశ్యం అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహకార అధికార ప్రతినిధి ప్రవీణ్ కుమార్, తాసిల్దార్ రాజశేఖర్ రెడ్డి, మాజీ పిఎసిఎస్ చైర్మన్ నాతల జానకి రామ్ రెడ్డి, ఏపీఎం అంజయ్య, ఏపీవో రవి, ఏవో, సర్పంచులు శోభ శ్రీనివాస్, ఒగ్గు కిరణ్ కుమార్, కొండేటి మౌనిక పవన్ కుమార్, ఒగ్గు రవి, సి ఈ ఓ లు సైదులు, సోమ్లా నాయక్, ఏ ఈ ఓ శ్రావణి, మాజీ సర్పంచ్ జాన్ మియా, ఖమ్మం పాటి నాగరాజు, ఉప సర్పంచ్ కంభంపాటి మహేష్, వివో ఏ గీతా రాణి, గాజుల వెంకన్న, కొండేటి విజయ, జయంత్ లాల్, సిసి పద్మావతి, మామిడి సైదులు, మొండి కత్తి లింగయ్య, వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు సీనియర్ కాంగ్రెస్ నాయకులు ప్రజలు రైతులు పాల్గొన్నారు.

## ఉత్తమ ప్రతిభావంతులకు మహా స్కాలర్ షిప్స్

**మేళ్లచెరువు,ఏప్రిల్10,మన సాక్షి:**



పాఠశాల స్థాయి విద్యలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మేళ్లచెరువు మహాసిమెంట్ పరిశ్రమ యాజమాన్యం తరుపున సంస్థ ప్రతినిధులు విద్యార్థులకు ప్రోత్సాహక నగదు బహుమతులను శుక్రవారం అందజేశారు. కోదాడ,మేళ్లచెరువు, మఠంపల్లి,చింతలపాలెం మండలాలలో గల ఉన్నత పాఠశాలలో పదవ తరగతిలో విద్యను అభ్యసిస్తూ,ఆయా తరగతులలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన తొలి ముగ్గురికి 8,6,4 వేల చొప్పున మొత్తం నాలుగు మండలాలలో 42 మంది విద్యార్థులకు నగదు బహుమతి, మహా సిమెంట్స్ ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా పరిశ్రమ హెడ్ నందనమూడి శ్రీనివాసరావు ప్రేరణాత్మక సందేశాన్ని అందించారు. పుస్తకాలలోని పాఠ్యాంశాలను ప్రాక్టికల్ గా ఆలోచించి అవగాహన పెంచుకోవాలని,నిరంతర సాధన ద్వారా మాత్రమే ఉన్నత స్థానానికి చేరుకోవచ్చని తెలిపారు. తల్లిదండ్రుల, గురువుల మార్గదర్శనంలో నడవాలని, చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని సూచించారు. విద్య ద్వారా మాత్రమే సమాజంలో ఉన్నతమైన గుర్తింపు లభిస్తుందని చెప్పారు. కార్యక్రమంలో పర్సనల్ జీఎం శ్రీరామ్,ఎంఈఓలు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఆరోగ్య లక్ష్మి కమిటీ ఎన్నిక

### - చైర్ పర్సన్ గా కొండా సైదమ్మ

**పెన్ పహాడ్,ఏప్రిల్ 10,మన సాక్షి:**



మండల కేంద్రము లోని పెన్ పహాడ్ అంగన్వాడి కేంద్రం -3 లో అంగన్వాడి స్థాయి పర్యవేక్షణ సహాయ కమిటీ (ఏ ఎల్ ఎం ఎస్ సి)ని శుక్రవారం అంగన్వాడి కన్వీనర్ వి. ఊర్మిళ దేవి ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది .కమిటీ చైర్ పర్సన్ గా కొండా సైదమ్మ సుధాకర్ ను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కమిటీ సభ్యులుగా వీరమ్మ, మమత, యంగమాంబ, సుమలత, భవాని, వనజ, అక్షిత, రంగినేని లక్ష్మీకాంతారావు,కమిటి కన్వీనర్ గా అంగన్వాడి టీచర్ వి ఊర్మిళాదేవి ఎన్నికయ్యారు ఈ సందర్భంగా వైస్ చైర్ పర్సన్ కొండ సైదమ్మ మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రంలో గర్భిణీలు, బాలింతలు, చిన్న పిల్లలు అందిస్తున్న పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని , అంగన్వాడి సేవలను లబ్ధిదారుల అభివృద్ధికి తోడ్పడతాయని అంగన్వాడి కేంద్రాన్ని ఉత్తమ అంగన్వాడి కేంద్రంగా గుర్తింపు తెచ్చేందుకు తమ వంతు కృషి చేస్తామన్నారు ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం వీరమ్మ, వివో ఏ చనగాని మమత, రిటైర్డ్ ఉద్యోగి రంగినేని లక్ష్మీకాంతరావు, గర్భిణీ స్త్రీలు వెంగమాంబ, సుమలత, భవాని, మోక్షిత,పాల్గొన్నారు...

## ముందస్తు అరెస్టు చేయడం సరికాదు..!

**గరిడేపల్లి, ఏప్రిల్ 10,మన సాక్షి:**



కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు గడిచినా, ముదిరాజులను బీసీ-డీ,నుండి బీసీ-ఏ,లోకి చేరుస్తామన్న ఎన్నికల హామీని తుంగలో తొక్కడం అన్యాయం గాంధీ భవన్ ముట్టడికి పిలుపునిచ్చిన ముదిరాజ్ నాయకులను, కార్యకర్తలను రాష్ట్రవ్యాప్తంగా ముందస్తు అరెస్టులు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం. హక్కుల కోసం పోరాడుతుంటే అక్రమ అరెస్టులతో అణిచివేయాలని చూడటం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమే. మాట తప్పిన కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలో ముదిరాజుల వర్గీకరణ మార్పుపై ఇచ్చిన హామీ కేవలం ఓట్ల కోసమేనారెండు ఏళ్లు దాటినా ఈ దిశగా ఒక్క అడుగు కూడా ముందుకు పడకపోవడం ముదిరాజ్ సమాజాన్ని వంచించడమే. అణచివేత ధోరణితమ న్యాయమైన డిమాండ్ల కోసం శాంతియుతంగా నిరసన తెలపడానికి వెళ్తున్న వారిని అర్ధరాత్రి నుంచి ఇళ్లల్లోనే గృహనిర్బంధం చేయడం, పోలీస్ స్టేషన్లకు తరలించడం ప్రభుత్వ పిరికిపంద చర్య అని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాని సైదులు ముదిరాజ్, చామకూరి దశరథ్ ముదిరాజ్, ప్రధాని వెంకన్న ముదిరాజ్, ప్రధాని అమరయ్య ముదిరాజ్, ప్రధాని వీరస్వామి ముదిరాజ్ మేడారం సైదులు ముదిరాజ్, కీసరి ఈశ్వర్ ముదిరాజ్, తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ ఆర్టిజన్స్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

**తుంగతుర్తి,ఏప్రిల్ 10, మన సాక్షి:**

తుంగతుర్తి మండల పరిధిలోని బి.ఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షుడు తాడికొండ సీతయ్య మాట్లాడుతూ విద్యుత్ శాఖ లో గత కొంతకాలంగా ఆర్టిజన్స్ కార్మికులుగా పనిచేస్తున్న వారి న్యాయమైన కోర్కెలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలి. గత మూడు రోజులుగా డివిజన్ కార్యాలయాలముందు సమ్మె చేస్తున్నప్పటికీ ప్రభుత్వం నుండి ఎలాంటి స్పందన లేకపోవడం బాధాకరమని. ఇది ప్రభుత్వ బాధ్యతా రాహిత్యమనిఅన్నారు. ఎన్నికలముందు పాదయాత్ర చేసిన కాంగ్రెస్ పెద్దలు అధికారం రాగానే పర్మినెంట్ చేస్తామని చెప్పి ఓట్లు దండుకుని రెండున్నర ఏండ్లు గడుస్తున్న . ఎన్నిసార్లు వాళ్ళు మొరపెట్టుకున్నా నిమ్మకు నీరెత్తినట్లు ప్రభుత్వం వ్యవహరించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం.. ప్రభుత్వ బాధ్యతా రాహిత్యనికి నిరసనగా విద్యుత్ కార్మికులు చేస్తున్న సమ్మెకు బి.ఆర్ఎస్.పూర్తి మద్దతు తెలియ చేస్తున్నాం.. గత కెసిఆర్.ప్రభుత్వం కన్నా ముందు కాంట్రాక్టర్ వ్యవస్థ ఉండి ఎన్నో ఇబ్బందులు పడుతున్న విద్యుత్ కార్మికులను వారి బారినుండి తప్పించి నేరుగా డిపార్ట్మెంట్ ద్వారా జీతాలు చెల్లించే విధానాన్ని చేశారని. అన్నారు.

## చలివేంద్రం ప్రారంభం

**తుంగతుర్తి,ఏప్రిల్ 10, మన సాక్షి:**



తుంగతుర్తి నియోజకవర్గం పరిధిలోని తిరుమలగిరి మండల పరిధిలోని వెలిశాల గ్రామంలో సర్పంచ్ గుండం మంజుల సతీష్ మాట్లాడుతూ తాగునీరు అనేది ప్రతి మనిషికి అత్యవసరమైన అవసరం. ఈ చలివేంద్రం ద్వారా ప్రతీ దాహార్థికి చల్లని నీరు అందించడం ఒక గొప్ప సేవ. ఇలాంటి సేవా కార్యక్రమాలు సమాజంలో మనుషుల మధ్య అనుబంధాన్ని పెంచి, సేవా భావాన్ని మరింత బలపరుస్తాయి. ఈ చలివేంద్రం నిరంతరం ప్రజలకు సేవ చేయాలని, ప్రతి ఒక్కరూ దీనిని సద్వినియోగం చేసుకోవాలని మనస్పూర్తిగా కోరుకుంటున్నాము. ఈ కార్యక్రమంలో గ్రామ సెక్రెటరీ సుశీల శ్రీలత పులిమామిడి అశోక్ రెడ్డి చిన్నారెడ్డి సంకేపల్లి వెంకటరెడ్డి పరకాల సోమిరెడ్డి జైలు పోతుల భద్రయ్య గడ్డ వెంకన్న మాజీ వార్డు నెంబర్ పలువురు పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

## కార్పొరేట్,ప్రైవేట్ కళాశాలపై చర్యలు తీసుకోవాలి

**నల్లగొండ,ఏప్రిల్ 10,మన సాక్షి:**



ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నడిపిస్తున్న ప్రైవేటు, కార్పొరేటు కళాశాలపై చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో జిల్లా ఇంటర్మీడియట్ అధికారి దశ్రు నాయక్ కి వినత పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా కార్యదర్శి ముదిగొండ మురళి కృష్ణ మాట్లాడుతూ కార్పొరేట్, ప్రైవేట్ కళాశాలలు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా తరగతులు,నిర్వహిస్తున్నారని, ముందస్తు అడ్మిషన్లు తీసుకుంటున్నారని, విచ్చలవిడిగా ఫీజులు వసూలు చేస్తున్నారని అన్నారు. కార్పొరేట్, ప్రైవేట్ కళాశాలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేకపోతే సంఘం ఆధ్వర్యంలో ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. వినతిపత్రం అందజేసిన వారిలో సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కాదేపాక సూర్య తేజ, మహేష్, కిరణ్,తరుణ్ తదితరులు.

## ఆయుర్వేద,యునాని, హోమి యోపతి పై ప్రజల్లో అవగాహన కల్పించాలి

**నల్లగొండ, ఏప్రిల్ 10, మన సాక్షి:**



ప్రజలు సహజ వైద్య విధానాల వైపు మళ్లేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అధికారులను సూచించారు. ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా శుక్రవారం అయన ప్రభుత్వ కేంద్ర ఆసుపత్రి లో నిర్వహించిన హోమియోపతి డే సందర్భంగా ప్రభుత్వ ఆయుర్వేద, యునాని,హోమియోపతి విభాగాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. హోమియోపతి పితామహుడు డాక్టర్ సామ్యూల్ హానీమన్ చిత్రపటానికి పూలమాల అర్పించి నివాళులు ఘటించారు. ప్రజా పాలన- ప్రగతి ప్రణాళికలో భాగంగా వైద్య ఆరోగ్య శాఖ ద్వారా పలు కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని ఇందులో భాగంగా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. హోమియోపతి నర్సింగ్ విద్యార్థులు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, బయట తినుబండారాలను తగ్గించి, శుభ్రమైన,పోషకాహారం, తాజా పండ్లు తీసుకోవాలని సూచించారు. నర్సింగ్ విద్యార్థులు ఆరోగ్యంగా ఉంటేనే ఇతరులకు సేవ చేయగలుగుతారని , వైద్య వృత్తిలో ఉన్నవారు ఆరోగ్యంగా ఉండటం అత్యంత అవసరమని,తెలిపారు. అలాగే గతంలో క్యాన్సర్, ప్లేగు వంటి వ్యాధులకు సరైన చికిత్సలు లేక ప్రజలు ప్రాణాలు కోల్పోయేవారని, ప్రస్తుతం వైద్య రంగంలో ఎంతో అభివృద్ధి జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య అధికారి పుట్ల శ్రీనివాస్, డిప్యూటీ డిఎంహెచ్వో వేణుగోపాల్ రెడ్డి, యునాని వైద్య అధికారి డాక్టర్ ముబీన్ పర్వీన్, ప్రోగ్రాం ఇన్చార్జ్ సుహాసిని,డిప్యూటీ సూపరింటెండెంట్ గణేష్ , తదితరులు, హాజరయ్యారు.

## పోషణ్ పక్వాడ్ కార్యక్రమాలను ఉపయోగించుకోవాలి



**గరిడేపల్లి ఏప్రిల్ 10, మన సాక్షి:**

గరిడేపల్లి ఐసిడిఎస్ ఆధ్వర్యంలో నిర్వహించే సేవా పక్వాడ్ కార్యక్రమాలను ఉపయోగించుకోవాలని సూపర్వైజర్ ధరణి పిలుపునిచ్చారు. శుక్రవారం మండలంలోని పొనుగోడు గ్రామంలో అంగన్వాడి కేంద్రం - 06 లో సేవా పక్వాడ్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మన కుటుంబంలో నిత్యం వాడుకునే నిత్యావసర పోషక ఆహారాలు ఆకుకూరలను పండించే పద్ధతులను వివరించారు. రేషన్ ద్వారా అందించే పోర్టి ఫైడ్ రైస్ లో ఐరన్, క్యాల్షియం సమృద్ధిగా ఉంటాయని వీటి వలన గర్భిణీ - బాలింతలు, పిల్లలకు పోషకాలు సమృద్ధిగా లభిస్తాయన్నారు. కందిపప్పులో మాంసకృత్తులు అధికంగా ఉంటాయని, రాగులు, నువ్వులు, వట్టి చేపలు, ఆకుకూరల్లో మినరల్స్ ఉంటాయని, నిమ్మ, బత్తాయి, మామిడి, టమాటా, క్యాప్సికం మొదలగు వాటిలో విటమిన్లు పుష్కలంగా లభిస్తాయని, జీడిపప్పు, బాదంపప్పు, పిస్తా లాంటి వాటిలో క్రొవ్వు పదార్థములు ఉంటాయన్నారు. అనంతరం ఏఎన్ఎం కందిమల్ల సునీత మాట్లాడుతూ వడదెబ్బకు గురైన పిల్లలు పెద్దలకు ఓఆర్ఎస్ ను తక్షణమే అందించాలన్నారు. తెల్లగా ఉండే తిను పదార్థాలు బియ్యం, చక్కెర, జొన్నలు, ఆలుగడ్డలు వీటిల్లో కార్బోహైడ్రేట్లు అధికంగా ఉంటాయని వీటిని వీలైనంత తక్కువగా తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ పోకల నాగమణి, ఆయా మెడిసినమెట్ల ధనమ్మ, ఆశా కార్యకర్త నందిపాటి నీలవేణి, మహిళలు, పిల్లలు, గర్భిణీ- బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

# వరి ధాన్యం కొనుగోలుకు పూర్తి ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలి

## - జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

**నారాయణపేట టౌన్, ఏప్రిల్ 10, మన సాక్షి :**



వరి ధాన్యం కొనుగోలుకు పూర్తి ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. శుక్రవారం వీసి సమావేశ మందిరంలో జిల్లా సంబంధిత శాఖల అధికారులతో వరి ధాన్యం కొనుగోలు పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి నిర్ణీత మద్దతు ధర చెల్లించి రైతుల వద్ద నుండి ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. ధాన్యం క్వింటాలు గ్రేడ్ --ఏ రకానికి 2 వేల 389 రూపాయలు, సాధారణ రకానికి 2 వేల 369 రూపాయలుగా మద్దతు ధర నిర్ణయించిందని, సన్న రకం వడ్లకు క్వింటాలుకు 500 రూపాయల బోనస్ అదనంగా అందించడం జరుగుతుందని తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలను కొంత ఎతైన ప్రదేశాలలో ఏర్పాటు చేయాలని, కొనుగోలు కేంద్రాలలో గోనె సంచులు భద్ర పరుచుటకు సరిపడా ఏర్పాట్లు చేయాలని, నిబంధనల ప్రకారం రైతులకు గోనె సంచులు ఇవ్వాలని తెలిపారు. రైతుల సౌకర్యార్థం త్రాగునీరు, నీడ, మూత్రశాలలు, విద్యుత్, టేబుల్, కుర్చీలు, టార్పాలిన్లు, తూకం యంత్రాలు ఏర్పాటు చేయాలని, ప్రతి కొనుగోలు కేంద్రములో ఖచ్చితముగా 2 ఎలక్ట్రానిక్ తూకం పరికరాలు, 30 టార్పాలిన్లు, 1 ప్యాడి క్లీనర్ అందుబాటులో ఉంచాలని, ఒకవేళ ప్యాడి క్లీనర్ లేనిచో ట్రాక్టర్ మౌంటెడ్ ఫ్యాన్ ను ఏర్పాటు చేయాలని తెలిపారు. జిల్లాలో ఐకెపి 82, పిఎసిఎస్ 65, మెప్మా 5, ఎఫ్ పి ఓ ఏడు, ఎఎంసి ఒకటి మొత్తం 160 కేంద్రాల ఏర్పాటు చేసినట్లు తెలిపారు. హెల్ప్ లైన్ నెంబర్ 1800425000333/1967 ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అలాగే ఆరు చెక్ పోస్టులు ఉన్నాయని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ శ్రీను,డి.ఎస్.పి. లింగయ్య, డి.ఆర్.డి.ఏ.మొగ్లప్ప, అగ్రికల్చర్ అధికారి జాన్ సుధాకర్, సైదులు, డి.సి.ఓ. ప్రసాద్ రావు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రత పై వారం రోజుల పాటు అవగాహన కార్యక్రమాలు

**నారాయణపేట టౌన్, ఏప్రిల్ 10, మన సాక్షి :**



తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అమలవుతున్న 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నారాయణ పేట జిల్లాలో రోడ్డు భద్రతపై విస్తృత స్థాయిలో అవగాహన కల్పించేందుకు ఏప్రిల్ 13 నుంచి 18 వరకు “అరైవ్ అలైవ్” కార్యక్రమాన్ని అన్ని గ్రామ సభల్లో నిర్వహించాలని జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ పోలీస్ అధికారులకు టెలికా న్ఫరెన్స్ ద్వారా ఆదేశించారు. రోజురోజుకు పెరుగుతున్న రోడ్డు ప్రమాదాల నేపథ్యంలో “ఒక్క నిర్లక్ష్యం -- ఒక కుటుంబం నాశనం” అనే సందేశంతో ప్రజల్లో బాధ్యతాభావం పెంపొందించడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని ఎస్పీ తెలిపారు. గ్రామ స్థాయిలో రోడ్ సేఫ్టీ కమిటీల ఏర్పాటు,ట్రాఫిక్ నియమాలపై ప్రజలకు అవగాహన కార్యక్రమాలు, అంబేద్కర్ జయంతి సందర్భంగా ట్రాఫిక్ నియ మాల పాటనపై ప్రమాణ స్వీకారం, ప్రమాదాలకు గురయ్యే ప్రదేశాల గుర్తింపు, నివారణ చర్యలుపిల్లల కోసం ప్రత్యేక రోడ్ సేఫ్టీ డే నిర్వహణ నిర్వహించా లన్నారు. హెల్మెట్, సీట్‌బెల్ట్ ప్రాముఖ్యతపై అవగాహన సోషల్ మీడియా ద్వారా యువతలో ప్రచారం చేయాలన్నారు. మద్యం సేవించి డ్రైవింగ్, ఓవర్ స్పీడింగ్‌పై ప్రత్యేక డ్రైవ్‌లు నిర్వహించాలన్నారు. రోడ్డు ప్రమాదం జరిగిన వెంటనే ప్రాణాలను కాపాడే గోల్డెన్ అవర్ పై పోలీస్, అంబులెన్స్ సిబ్బంది, వాలంటీర్లకు ప్రత్యేక శిక్షణ అందించనున్నారు. జిల్లాలో రోడ్డు ప్రమాదంలో జరిగితే వెంటనే సమాచారం ఇవ్వడానికి ప్రత్యేక హాట్ లైన్ నెంబర్ ఏర్పాటు చేయడం జరిగిందని 8889808182 కి సమాచారం ఇవ్వాలని తెలిపారు. ఈ అరయవ్ అలైన్ కార్యక్రమంలో ప్రజలు ప్రతి ఒక్కరూ పాల్గొని, రోడ్డు భద్రత నియమాలను పాటించాలని జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

# దళితులను అవమానిస్తున్న ఎంపీడీఓ పై చర్యలు తీసుకోవాలి

**శాలిగౌరారం,ఏప్రిల్ 10,మన సాక్షి:**



శాలిగౌరారం మండలంలో కేంద్రంలో మహనీయుల ఉత్సవాలకు ఎమ్మార్పీఎస్ , దళిత సంఘాలకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా ఎంపీడీఓ జ్యోతి లక్ష్మి రెడ్డి దళితులను అవమానపరిచారన్నారని వెంటనే ఆమే పైన చర్యలు తీసుకోవాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బోడ సునీల్ మాదిగ అన్నారు . శాలిగౌరారం మండల కేంద్రంలో శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో అయన మాట్లాడుతూ ఈ ఏప్రిల్ నెలలో ప్రభుత్వం నిర్వహింస్తున్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్, పూలే, డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి ఉత్సవాలు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున నిర్వహించడం జరుగుతుందని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి కార్యక్రమాన్ని ఎంపిడిఓ కార్యాలయంలో నిర్వహించలేదన్నారు. మహనీయులన్న దళిత సంఘాలు అంటే వివక్ష చూపెడుతుందని,అనడానికి ఇది నిదర్శనమన్నారు. గతంలో స్థానిక ఎంపీడీఓ మహనీయులు ఉత్సవాలు ఒక మూడు రోజుల ముందు సమాచారాన్ని తెలియజేసేవారు .ఈమె బాధ్యతలు స్వికరించిన దగ్గర నుంచి సమాచారం ఇవ్వకుండా దళిత ఉద్యమకారులను అవమానీచడం జరుగుతుందన్నారు. ఎంపీడీవో అరాచకాలు జిల్లా ఉన్నంత స్థాయి అధికారులకు మంత్రులకు ఎమ్మెల్యేలకు ఎంపీలకు ఫిర్యాదు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల ఇంచార్జీ కారుపాటి అంబేద్కర్ మాదిగ ఎమ్మార్పిఎస్ మండల నాయకులు మాచర్ల ప్రతాప్ మాదిగ దేవరకొండ మస్తాన్ బాకీ వెంకటయ్య మాదిగ బట్ట రఘు మాదిగ బట్ట మోహన్ సైదులు మాదిగ బట్ట లింగప్రసాద్ మాదిగ తాటిపాముల జానయ్య మాదిగ తాటిపాముల నర్సింహా మోలుగురి ప్రభు మాదిగ పనికేర కృష్ణ మాదిగ తోటకూరి సతీష్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీమాధవానంద స్వామి ప్రత్యేక పూజలు

**అందోలు, ఏప్రిల్ 10,మన సాక్షి:**



జోగిపేటలోని శ్రీ సిద్ది వినాయక టౌన్షిప్ లో శుక్రవారం రంగంపేట పీఠాధిపతులు శ్రీ మాధవానంద స్వామి హాజరై ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. మున్సిపల్ వైస్ చైర్మన్ ఆకుల చిట్టిబాబు, రాధిక దంపతులు పాదపూజ కార్యక్రమాలు నిర్వహించారు. అక్కడే ఉన్న హనుమాన్ దేవాలయాన్ని సందర్శించి నూతన దేవాలయాన్ని నిర్మించాలని వారికి సూచించారు. అక్కడికి వచ్చిన వారు పాదపూజ కార్యక్రమాలు చేసుకున్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఎస్. కృష్ణారెడ్డి, పిఆర్టియు జిల్లా అధ్యక్షులు ఆకుల మానయ్య, మున్సిపల్ కమిషనర్ రవీందర్, జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర నాయకులు ఆకుల రాంబాబు,ఎంఈఓ కృష్ణ, కౌన్సిలర్లు పి. శివ శేఖర్, రామకృష్ణ, మాజీ చైర్మన్ మల్లయ్య, మాజీ కౌన్సిలర్ ప్రదీప్ గౌడ్, రంగ సురేష్, కాసాల ప్రవీణ్, నరేందర్ గౌడ్, డాక్టర్ అనంతరెడ్డి,పి. ప్రవీణ్, నరోత్తం, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధిలో వార్డు సభ్యుల పాత్ర కీలకం

**కంగ్టి, ఏప్రిల్ 10, మన సాక్షి :**



గ్రామీణాభివృద్ధిలో వార్డు సభ్యుల పాత్ర కీలకమని ఎంపీఓ లక్ష్మణ్ అన్నారు. శుక్రవారం కంగ్టి మండల నూతనంగా ఎన్నికైన 33 జీపీల 280 మంది వార్డు సభ్యులకు శిక్షణ పూర్తి చేసుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీఓ మాట్లాడుతూ వార్డు సభ్యులు పంచాయతీరాజ్ వ్యవస్థ కీలక మైన బాధ్యతలు కట్టబెట్టిందన్నారు. వార్డుల్లో సమస్యలు గుర్తించి పరిష్కరించడంలో చురుగ్గా వ్యవహరించాలని సూచించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు,అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు చేరేలా కృషి చేయాలన్నారు. పంచాయతీరాజ్ చట్టం, గ్రామసభల నిర్వహణ, ఆర్థిక వ్యవహారాలు, అభివృద్ధి పథకాల అమలు, రికార్డుల నిర్వహణ తదితర అంశాలపై వార్డు సభ్యులకు మాస్టర్ ట్రైనర్ల ద్వారా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శులు, మండల సిబ్బంది, వార్డు సభ్యులు ఉన్నారు.

# కొనసాగుతున్న విద్యుత్ ఆర్టిసన్ల ఆందోళన



**మేడ్చల్ మల్కాజిగిరి,ఏప్రిల్ 10, మన సాక్షి:**

విద్యుత్ శాఖలో పనిచేస్తున్న ఆర్టిజన్ లకు ఏపీఎస్ఈబి రూల్స్ ను వర్తింపజేయాలని జాక్ నాయకులు డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తశీగా ఆందోళనలో భాగంగా శుక్రవారం సైనిక్ పురి డివిజన్ పరిధిలోని మౌలాలి సబ్ స్టేషన్ కార్యాలయాల ఎదుట 250 మందికి పైగా ఆర్టిజన్ కార్మికులు మూడోవ రోజు సమ్మె కొనసాగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్టిజన్లకు విద్యార్హతను బట్టి కన్వర్షన్ చేయాలని, పీస్ రేట్ కార్మికులకు కనీస వేతన చట్టం జీవో 11 ను అమలు చేయడంతోపాటు 30 రోజుల పని దినాలు కల్పించాలని, ఎంపీపీడీసీఎల్ పరిధిలో పనిచేస్తున్న కార్మికులను ఆర్టిజన్ కార్మికులుగా గుర్తించాలని డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం, యాజమాన్యం అనుసరిస్తున్న మొండి వైఖరిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో హబ్సిగూడ సర్కిల జేఏసీ ఏసీ చైర్మన్ వెంకట్ రెడ్డి, కో-కన్వీనర్ క్రిస్టోఫర్, బాల్ రెడ్డి, రంగు జానయ్య గౌడ్, ఉపేందర్ రెడ్డి, సంతోష్ రెడ్డి, యాదగిరి, మల్లా రెడ్డి, రాము, జానీ, రమ, మమత, సుగుణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజారోగ్య సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

**వెల్దండ,ఏప్రిల్ 10,మన సాక్షి:**



వెల్దండ మండల కేంద్రంలోని సబ్ సెంటర్ పరిధిలో అంటు వ్యాధులు కానీ రోగాల గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్ మాట్లాడుతూ..ప్రజారోగ్యంపై నిరంతరం డాక్టర్స్ పని చేస్తున్నారని అన్నారు. ఎన్.సి.డి (అంటు వ్యాధులు కాని వ్యాధులు) స్క్రీనింగ్ కార్యక్రమాన్ని మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సింధు ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా గ్రామ సర్పంచి పాల్గొన్నారు .ఈ సందర్భంగా డాక్టర్ సింధు మాట్లాడుతూ.. బీపీ, షుగర్ పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి తగిన చికిత్స చేస్తారని, మందులు ప్రభుత్వమే ఉచితంగా అందిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ రాధ, పర్యవేక్షకులు మురలీ కృష్ణ, మనోజ్ కుమార్, వార్డు సభ్యులు గుద్దటి కిష్టల్, ముదికొండ కవిత రమేష్,పిల్లి దేవేందర్, ఆరోగ్య కార్యకర్త జహంగీర్ బీ,ఆశా కార్యకర్తలు యాదమ్మ,సుజాత, అనిత,పద్మ తదితరులు పాల్గొన్నారు. ?

# రాజంపేటలో ప్రజా దర్బార్

**రామసముద్రం,ఏప్రిల్ 10,మన సాక్షి:**





అన్నమయ్య జిల్లా సమస్యల పరిష్కారానికి అధికారులు దృష్టి సారించాలని,ప్రజలకు ప్రభుత్వ సేవలు చేరువ చేయడం లక్ష్యమని తెదేపా నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక నియోజకవర్గ పార్టీ కార్యాలయం నందు పార్టీ పిలుపుమేరకు ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించి ప్రజా సమస్యలపై ప్రజల నుంచి చమర్తి జగన్ మోహన్ రాజు అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా చమర్తి మాట్లాడుతూ సమస్యలు స్వయంగా విన్నామని, త్రాగునీరు,విద్యుత్,రోడ్లుపింఛన్లు భూ వివాదాలు వంటి అంశాలపై వచ్చిన ఫిర్యాదులకు వెంటనే చర్యలు తీసుకుంటామని చమర్తి జగన్ మోహన్ రాజు తెలియజేశారు. అంతకుముందు ప్రజా దర్బార్ ద్వారా అర్జీదారులు భూ వివాదాలు ఇండ్ల స్థలాలు డ్రైనేజీతదితర అంశాలపై చమర్తి జగన్ మోహన్ రాజుకి ప్రజలు నేరుగా విన్నవించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట పలువురు పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అంగన్వాడిలకు స్మార్ట్ సేవలు

**కొడంగల్ ఏప్రిల్ 10,మన సాక్షి:**




కొడంగల్ నియోజకవర్గం అంగన్వాడి కేంద్రాల బలోపేతానికి సేవలో పారదర్శకతను పెంచేందుకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ఇందులో భాగంగా కొడంగల్ నియోజకవర్గం క్యాంప్ కార్యాలయంలో అంగన్వాడి టీచర్లకు స్మార్ట్ ఫోన్లు 220 మంది అంగన్వాడి టీచర్లకు స్మార్ట్ ఫోన్లో శుక్రవారం నాడు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, సోదరుడు ఎనుముల తిరుపతిరెడ్డి మాట్లాడుతూ, గతంలో రిజిస్టర్ల నిర్వహణలో టీచర్లపై పని భారం ఎక్కువగా ఉండేదని ఇప్పుడు స్మార్ట్ ఫోన్ల ద్వారా పిల్లల ఆరోగ్యం , గర్భిణీలకు అందుతున్న పోషక హాజరు వంటి 14 రకాల వివరాలను పోషణ్ ట్రాకర్ , యాప్ లో సులభంగా నమోదు చేయవచ్చని తెలిపారు. దీనివల్ల క్షేత్రస్థాయి సమాచారం నేరుగా ప్రభుత్వానికి అందుతుందని తద్వారా పౌష్టికాహారం పంపిణీలో లోపాలు సరిదిద్దవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో కొడంగల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఎనుముల తిరుపతిరెడ్డి, కొడంగల్ స్పెషల్ ఆఫీసర్ వెంకట్ రెడ్డి, కొడంగల్ మున్సిపాల్ చైర్మన్ మందారం ప్రశాంత్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ రాకేష్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ అంబయ్య, ఇంచార్జ్ జ్ సిడిపిఓ నిర్మల తదితరులు పాల్గొన్నారు.

# మెగా వైద్య ఆరోగ్య శిబిరం

**పెన్ పహాడ్,ఏప్రిల్ 10,మన సాక్షి:**




ప్రజాపాలన-ప్రగతిప్రణాళికలో భాగంగా జరుగుతున్న ఆరోగ్యవారంలో శుక్రవారం ఆయుష్ దినంగా ప్రకటించబడినది. తదనుగుణంగా నేడు పెన్ పహాడ్ మండలం పి.ఎచ్.సి ఎదురుగా ఉ॥ 9గం నుండి ఉచిత మేగా ఆయుర్వేద వైద్య శిభిరం ఏర్పాటు చేయబడినది. ఈ కార్యక్రమాన్ని గౌరవ గ్రామ సర్పంచ్ వగ్గు రవి ప్రారంభించారు. ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాల వైద్యాధికారి గ్రామస్థులను పరీక్షించి ఉచిత ఆయుర్వేద మందులు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాల వైద్యాధికారి తన్నీరు రామప్రసాద్ , ఫార్మసిస్ట్ షాజహాన్, యెగ భోదకుడు సుదర్శన్, మమత, శ్రీలత పాల్గొన్నారు.

# శ్రీభక్తాఆంజనేయ స్వామి వారికి పూజలు

**రామసముద్రం,ఏప్రిల్ 10,మన సాక్షి:**



అన్నమయ్య జిల్లా రామసముద్రం మండలం మినికి గ్రామంలో కొలువైన శ్రీభక్తాఆంజనేయ స్వామి వారిని మినికి గ్రామపెద్దలు మినికి సుబ్బారెడ్డి,జమున కుటుంబ సభ్యులు స్వామి వారిని దర్శించుకున్నారు. శ్రీ భక్తా ఆంజనేయ స్వామి వారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు అందుకున్నారు. ఆలయ అర్చకులు కులశేఖర్ బటర్, అనిల్ స్వామి, ఎంబాడి బాబు స్వామి వేద మంత్రాలతో ఆశీర్వాదాములతో దీవించారు, జమున సుబ్బారెడ్డి మాట్లాడుతూ శ్రీ భక్తాంజనేయస్వామి వారి దయతో వర్షాలు బాగా కురిసి సుఖ సంతోషాలతో మండల,గ్రామ ప్రజలు ఉండాలని దేవుడిని కోరుకుంటున్నామన్నారు. కార్యక్రమంలో వైసీపీ సీనియర్ నాయకులు మినికి సుబ్బారెడ్డి, మాజీ సర్పంచ్ జమున కుటుంబ సభ్యులు స్వామిని దర్శించుకున్నారు.

# ఆర్టిజన్ కార్మికుల సమ్మెకు సి.ఐ.టి.యూ మద్దతు

**నారాయణపేట టౌన్, ఏప్రిల్ 10, మన సాక్షి :**



విద్యుత్ శాఖలో ఆరుగాలం ఎండనక వాననక రాత్రింబవళు కష్టపడేది ఆర్టిజన్ కార్మికులు, మీటర్ రీడర్స్ తక్కువ జీతాలకే శాశ్వత ఉద్యోగులతో సమానంగా విధులు నిర్వహిస్తున్నారని, కానీ వీరి న్యాయమైన డిమాండ్ల నెరవేర్చటంలో ప్రభుత్వం తాత్సారం చేయటం హేయమైన చర్యగా సిఐటియు జిల్లా నాయకులు వెంకట్రాంరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం నారాయణపేట డివిజన్ కార్యాలయం ముందు మూడవరోజు సమ్మె నిర్వహిస్తున్న ఆర్టిజన్ కార్మికులకు ఆయన మద్దతు తెలిపారు. ఆర్టిజన్ కార్మికుల న్యాయమైన కోరికలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఆయన దుయ్యబట్టారు. ఆర్టిజన్ కార్మికులకు ఏపీఎస్ఈబి రూల్స్ అమలు చేయడంలో ప్రభుత్వం ఎందుకు తాత్సారం చేస్తుందోనని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. చాలీ, చాలని జీతభత్యాలు ఉన్నప్పటికీ ఏ చిన్న గాలి దుమారం వచ్చి విద్యుత్తు సరఫరా నిలిచిపోతే వెంటనే వాటిని సరిచేసేందుకు ఆర్టిజన్, కార్మికులు ముందుంటారని ఆయన అన్నారు. మూడవరోజు కార్యక్రమంలో 1104 యూనియన్ సర్కిల్ ప్రెసిడెంట్ పోలెమోని గోవింద్ రాజు, వర్కింగ్ ప్రెసిడెంట్ నూనె రఘు , డివిజన్ అడిషనల్ సెక్రటరీ మహేష్ గౌడ్ లు మద్దత్తు తెలిపారు. ఈ కార్యక్రమంలో టి.వి.ఏ.ఈ జె.ఏ.సి. డివిజన్ ఛైర్మన్ నర్సింలు, దిల్ దార్ , రమేష్ , లక్ష్మీకాంత్, జె.వెంకటేష్, బాల్ రాజు, వినోద్, అమ్రేష్, మల్మేష్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# రైతులు మధ్యవర్తులను ఆశ్రయించవద్దు..!



**నర్సింహులపేట,ఏప్రిల్ 10, మన సాక్షి:**

,రైతు లేనిదే రాజ్యం లేదని,రైతు పండించిన ప్రతి గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని తొర్రూర్ ఏఎంసీ వైస్ చైర్మన్ భట్టునాయక్ తెలిపారు. శుక్రవారం మండలకేంద్రంలో పీ ఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు.రైతులు మధ్యవర్తులను నమ్మి పంటను అమ్ముకొని నష్టపోకూడదు అని సూచించారు.మొక్కజొన్న పంటకు క్వింటాల్కు 2400 రూపాయల మద్దతు ధరను అందిస్తున్నామన్నారు.రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలోనే పంటలను విక్రయించాలన్నారు. రైతులకు మద్దతు ధరను అందించడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పీఎసిఎస్ మాజీ చైర్మన్ సంపేట రాముగౌడ్,శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ వేముల విజయ పాల్ రెడ్డి,కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జినుకల రమేష్,సర్పంచుల ఫోరం అధ్యక్షుడు బాబురావు, తహసిల్దార్ రమేష్ బాబు,ఏవో వినయ్ కుమార్,మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు దస్రునాయక్, స్థానిక సర్పంచ్ పెదమాముల యాకయ్య,సీఈవో వెంకన్న,పీఎసిఎస్ సిబ్బంది రాఖి, యాకయ్య,ప్రజాప్రతినిధులు, అధికారులు,రైతులు పాల్గొన్నారు.

# అమ్మవారికి అభిషేకం

**మేడ్చల్ మల్కాజిగిరి,ఏప్రిల్ 10, మన సాక్షి:**



ఆనంద్ బాగ్ లోని దేవాదాయ ధర్మాదాయశాఖ ఆధ్వర్యంలోని లలిత పరమేశ్వరి దేవాలయంలో ప్రతి శుక్రవారం అమ్మవారికి అభిషేకము, అర్చన పూజా కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. అందులో భాగంగా నేటి శు క్రవారం అమ్మవారికి అభిషేకం నిర్వహించిన ఆలయ అర్చకులు మణికంఠ శర్మ. ఈ మేరకు ఆలయ ఈఓ పి శ్రీకాంత్ మాట్లాడుతూ శుక్రవారం సందర్భంగా అమ్మవారికి అభిషేకం నిర్వహించారు. భక్తులు రాహుకాల దీపారాధన, శ్రీ చక్ర కుంకుమార్చన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది అన్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ మాజీ చైర్మన్ అమర్, మాజీ కమిటీ సభ్యులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# ముదిరాజ్ నాయకుల ముందస్తు అరెస్ట్..!

**వెల్దండ,ఏప్రిల్ 10,మన సాక్షి:**




వెల్దండ మండల కేంద్రంలో శుక్రవారం రోజున తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ముదిరాజుల హక్కుల సాధనకై అందులో భాగంగా ముదిరాజులను బిసి (డి) గ్రూప్ నుంచి (ఏ )గ్రూపులో లో కలపాలని మరియు బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కోకాపేట్ లో ముదిరాజుల భవనానికి కేటాయించిన 5 ఎకరాల స్థలం లో భవన నిర్మాణం చేపట్టాలని, అలాగే ముదిరాజ్ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని తెలంగాణ గాంధీ భవన్ ముట్టడి కార్యక్రమంలో భాగంగా వెల్దండ మండల ముదిరాజ్ మహాసభ అధ్యక్షులు బాదేపల్లి మల్లయ్య ముదిరాజ్ ,యూత్ మండల అధ్యక్షులు బొక్కల శ్రీనివాస్ ముదిరాజ్, వార్డు సభ్యులు పిల్లి దేవేందర్, మత్స్యకార సొసైటీ కమిటీ డైరెక్టర్ మిరియాల యాదయ్య , రంగరాతి శ్రీశైలం, పుట్ట కొండల్, అన్నెపు కృష్ణ లను చలో హైదరాబాద్ సందర్భంగా పోలీసులు ముందస్తు అరెస్టు చేయడం జరిగినది.

# బీరంగూడ శివాలయంలో కాలభైరవుడికి ప్రత్యేక పూజలు

**పటాన్చెరు, ఏప్రిల్ 10,మన సాక్షి :**



పటాన్చెరు నియోజకవర్గంలోని అమీన్పూర్ పరిధిలో ఉన్న బీరంగూడ డివిజన్ శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున ఆలయంలో కాలభైరవాష్టమి సందర్భంగా ఆలయ ప్రాంగణంలో ఉన్నటువంటి కాలభైరవ స్వామికి ఆలయ కమిటీ చైర్మన్ బైంసా సుధాకర్ యాదవ్ ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ చైర్మన్ మాట్లాడుతూ . కాశీ క్షేత్ర పాలకుడైన కాలభైరవుడిని పూజించడం వల్ల దుష్టశక్తులు, శని దోషాలు తొలగిపోయి భక్తి ముక్తి లభిస్తాయని నమ్మకమని, పరమశివుడు కాలభైరవుడిగా ఉగ్రరూపం అవతరించిన రోజుగా దీనిని భావిస్తారని తెలిపారు. కాలభైరవుడికి తెల్లని పూలు, నల్లటి వస్తువులను సమర్పించడం మంచిదని భావిస్తారు. భయం పోవడం, శత్రు జయం, సమయ పాలనలో విజయం లభిస్తాయి. కాలభైరవుడు కాశీ విశ్వనాథుని భక్తుల రక్షకుడిగా, క్షేత్రపాలకుడిగా అలా అర్చకులు ప్రహ్లాద్ వెల్లడించారు. కాలభైరవాష్టమి సందర్భంగా అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించాలని వారు పేర్కొన్నారు.

# భానూరులో టంగుటూరి అంజయ్య స్మారక క్రికెట్ టోర్నమెంట్

**పటాన్చెరు, ఏప్రిల్ 10,మన సాక్షి:**



పటాన్చెరు మండలం భానూరు గ్రామంలో మాజీ ముఖ్యమంత్రి టంగుటూరి అంజయ్య స్మారకార్థం ఏర్పాటు చేసిన క్రికెట్ పోటీలను శుక్రవారం ఉదయం ఎమ్మెల్యే జిఎంఆర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన జీవితాన్ని పేద, కార్మిక, కర్షక వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేసిన మహోన్నత నేత టంగుటూరి అంజయ్య అని కొనియాడారు. అంతటి గొప్ప వ్యక్తిని స్మరిస్తూ కిడా పోటీలు నిర్వహించడం అభినందనీయమన్నారు. యువత మత్తుపదార్థాల జోలికి వెళ్లకుండా క్రీడల పట్ల ఆసక్తి పెంపొందించుకోవాలని కోరారు.ప్రస్తుత పోటీ ప్రపంచంలో మనిషి నిత్య జీవితంలో క్రీడలు భాగం కావాలని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు దశరథ్ రెడ్డి. వెంకట్ రెడ్డి, శ్యాంసుందర్ రెడ్డి, క్రీడా పోటీల నిర్వాహకులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

# ఆపత్కాలంలో ఆర్థిక సహాయం అందజేసిన కేజేఆర్

**పటాన్చెరు,ఏప్రిల్ 10,మన సాక్షి:**



బొల్లారం 272 డివిజన్ పరిధిలోని పోచమ్మ బస్తీలో గత 20 ఏళ్లుగా నివాసముంటున్న రామారావు అనే కార్మికుడు ప్రమాదానికి గురవగా, స్థానిక నాయకులు కేజేఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి తక్షణమే స్పందించి మానవత్వాన్ని చాటుకున్నారు. ఆంధ్ర ప్రాంతం నుండి వలస వచ్చి ఇక్కడ జీవనోపాధి పొందుతున్న రామారావు, ప్రతిరోజూ లాగే ఉదయం 8 గంటలకు సైకిల్పై విధి నిర్వహణకు బయలుదేరారు. మార్గమధ్యలో రెండు బర్రెలు పోట్లాడుకుంటూ వెనుక నుండి వచ్చి ఆయన సైకిల్ను బలంగా ఢీకొట్టాయి. ఈ ప్రమాదంలో రామారావు తలకు తీవ్ర గాయమైంది. స్థానిక ఆసుపత్రికి తరలించగా, పరిస్థితి విషమంగా ఉందని, పెద్ద ఆసుపత్రికి తీసుకెళ్లాలని వైద్యులు సూచించారు. అయితే, ఆర్థిక పరిస్థితి అంతంతమాత్రంగా ఉండటంతో ఏం చేయాలో దిక్కుతోచని స్థితిలో కుటుంబ సభ్యులు ఆయనను ఇంటికి తీసుకువెళ్లారు.విషయం తెలుసుకున్న రామారావు భార్య జగదంబ, వెంటనే బిజెపి పట్టణ అధ్యక్షుడు కేజేఆర్ ఆనంద్ కృష్ణారెడ్డికి ఫోన్ చేసి సాయం కోరారు. సమాచారం అందిన వెంటనే

స్పందించిన ఆనంద్ కృష్ణారెడ్డి, స్వయంగా వారి ఇంటికి వెళ్లి రామారావు పరిస్థితిని గమనించారు.వెంటనే అంబులెన్స్ను పిలిపించి మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్లోని గాంధీ ఆసుపత్రికి తరలించారు. అంతేకాకుండా, తక్షణ ఖర్చుల నిమిత్తం తన వంతుగా రూ. 5,000 ఆర్థిక సాయం అందజేశారు.ఈ సందర్భంగా ఆనంద్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ తోటి మనిషి కష్టంలో

ఉన్నప్పుడు ఆదుకోవడమే నిజమైన నాయకత్వం. ఒక పేదవాడు ఆపదలో ఉంటే నేను చూస్తూ ఊరుకోలేను. వారికి న్యాయం జరిగే వరకు నా వంతు పోరాటం చేస్తాను. పుట్టినప్పుడు ఏమీ తీసుకురాము, పోయేటప్పుడు ఏమీ తీసుకుపోము మనం చేసే మంచి పనులే మన వెంట వస్తాయి. ఇలాంటి మంచి మనసున్న నాయకులు ఎప్పుడూ బాగుండాలి అని కాలనీ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

# అభివృద్ధి పనులు త్వరిగతిన పూర్తి చేయాలి

**నల్లగొండ,ఏప్రిల్ 10,మన సాక్షి**



జిల్లాలో ఉపాధి హామీ పనుల ద్వారా చేపట్టిన అన్ని అభివృద్ధి పనులు పెండింగ్ లో లేకుండా త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ బి చంద్రశేఖర్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు.శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అన్ని శాఖల ఇంజనీరింగ్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.గ్రామ పంచాయతీ భవనాలు, సీసీ రోడ్లు, అంగన్వాడీ సెంటర్ భవనాలు, పాఠశాలల ప్రహరీ గోడలు, ఫుడ్ స్టోరేజ్ గోడౌన్లు, అమ్మ ఆదర్శ పాఠశాల భవనాలు, ఆర్అండ్బి భవనాలు తదితర నిర్మాణ పనులు వేగవంతం చేయాలని కలెక్టర్ ఆదేశించారు.అన్ని భవనాల్లో తాగునీటి సౌకర్యం కల్పించడం పై దృష్టి పెట్టాలని, హాస్టళ్లు, పాఠశాలల్లో టాయిలెట్స్, కిచెన్లు, త్రాగునీటి సదుపాయాలు, ఆర్ఓ ప్లాంట్లు సమర్థంగా పనిచేసేలా చూసుకోవాలని చెప్పారు.చిన్న మరమ్మత్తులు ఉన్నా నిర్లక్ష్యం చేయకుండా వెంటనే పూర్తి చేయాలని, ప్రజలకు ఇబ్బంది కలగకుండా అన్ని పనులు నాణ్యతతో పూర్తి చేయాలని అన్నారు.ఈ సమావేశానికి జిల్లా పరిషత్ సి ఈవో ప్రేమ్ కరణ్ రెడ్డి, పంచాయతీ రాజ్ యస్ ఈ రామచంద్రారెడ్డి, ఆర్ అండ్ బి ఎస్ ఈ శ్రీధర్ రెడ్డి ,ఇతర శాఖల ఇంజనీరింగ్ అధికారులు హాజరయ్యారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

**చివ్వెంల,ఏప్రిల్ 10,మన సాక్షి:**



రైతుల మేలుకే ధ్యానం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు ఏఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి అన్నారు మండల పరిధిలోని ఉండ్రుగొండ, వల్లభాపురం , గుంపుల. గ్రామాలలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను మండలంలోని పలు కేంద్రాలను ప్రారంభించి మాట్లాడారు ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న కొనుగోలు కేంద్రాల్లోనే మద్దతు ధర లభిస్తుందని రైతులు దళారుల చేతిలో మోసపోవద్దని తాము పడించిన ధాన్యన్ని కొనుగోలు కేంద్రాలకు తరలించి మద్దతు ధర పొందాలని కోరారు ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి చైర్మన్ చింతమల రమేష్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు , వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ ధరావత్ వీరన్న, ఏపిఎ మ్ , ఏఈఓ సీసీలు , నాయకులు,వివిధ గ్రామాల సర్పంచులు సంఘ బంధం అధ్యక్షురాలు వివిధ గ్రామాల సంఘం సభ్యురాలు, రైతులు తదితరులు పాల్గొన్నారు...

# ముదిరాజ్ నాయకుల అరెస్టు




**అర్వపల్లి,ఏప్రిల్ 10,మన సాక్షి:**

ఎన్నికల సమయంలో ముదిరాజు సామాజిక వర్గానికి ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని చలో గాంధీ భవన్ పేరిట ముదిరాజ్ మహాసభ ఇచ్చిన పిలుపుమేరకు అర్వపల్లి మండలం నుండి వెళ్తున్న ముదిరాజ్ మహాసభ నాయకులను పోలీసులు శుక్రవారం అరెస్టు చేసి పోలీస్ స్టేషన్లో నిర్బందించారు. ఈ సందర్భంగా ముదిరాజ్ నాయకులు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన బిసి–డి నుండి బిసి ఏ లోకి మార్చుతామన్న హామీని ఇప్పటివరకు కూడా అమలు చేయకపోవడం. ముదిరాజ్ కార్పొరేషన్కు నిధులు కేటాయించకపోవడం. ముదిరాజ్ భవన్ ను నిర్మాణాన్ని పట్టించుకోకపోవడం, 50 సంవత్సరాలు నిండిన ముదిరాజ్ మత్స్యకారులకు, పింఛన్ల మంజూరి, వాహనాల మంజూరి, లతోపాటు ఎలాంటి హామీని కూడా అమలు చేయకపోవడంతో రాష్ట్ర కమిటీ చలో గాంధీ భవన్ పిలుపునిచ్చిందని అన్నారు. పార్టీలకు అతీతంగా ముదిరాజ్ సోదరులందరూ వేలాదిగా తరలి వెళుతుంటే తెల్లవారుజాము నుండి ఎక్కడికి అక్కడ అరెస్టులు చేస్తూ పోలీస్ స్టేషన్లో నిర్బంధించినట్లు తెలిపారు.ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అర్వపల్లి మత్య సొసైటీ చైర్మన్ కనుకు శ్రీనివాస్ ముదిరాజ్, మూసీ చైర్మన్ అల్వాల వెంకటస్వామి ముదిరాజ్, ముదిరాజ్ మహాసభ జిల్లా నాయకులు బైరబోయిన నాగయ్య,సాయిని మధు ముదిరాజ్, జిన్న అశ్వన్ కుమార్ ముదిరాజ్, మేకల సంతోష్ ముదిరాజ్, పాల్గొన్నారు. ప్రభుత్వం ఆదేశాల ప్రకారం పనిచేస్తున్నట్లు ఏఎస్ఐ మేకల రాములు తెలిపారు.

# తిరుమలరెడ్డిపల్లెలో 104 ఉచిత వైద్య శిబిరం

**రామసముద్రం,ఏప్రిల్ 10,మ మన సాక్షి:**



అన్నమయ్య జిల్లా రామసముద్రం మండలం పెద్దకురప్పల్లె గ్రామ పంచాయతీ తిరుమలరెడ్డివారిపల్లె గ్రామంలో శుక్రవారం చెంబకూరు పి హెచ్ సి డాక్టర్ జాహ్నవి డాక్టర్ నాగరాజు ఆధ్వర్యంలో సి హెచ్ వో ఉమాదేవి ఆధ్వర్యంలో 104 ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. ఈ ఉచిత వైద్య శిభిరంలో ప్రజలకు రక్తపరీక్షలు, బీపీ, షుగర్, కీళ్ళనొప్పులు, జ్వరం వంటి జబ్బులకు పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు.సి హెచ్ వో ఉమాదేవి మాట్లాడుతూ మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా ఆరోగ్యంగా ఉండవచ్చని, ఇంటి పరిసరాల్లో ఆపశుభ్రంగా ఉంటే దోమలు ప్రభలతాయని దోమలు వల్ల చికెన్ గున్య, మలేరియా డెంగ్యూ వంటి వ్యాధులు వ్యాప్తిస్థాయని, దోమలను లార్వా దశలోనే నిర్మూలించడం అత్యంత ముఖ్యమన్నారు. క్షయవ్యాధి లక్షణాలు కలిగిన వారు ఎవ్వరైనా ఉంటే ప్రభుత్వ డాక్టర్ లను సంప్రదించాలని క్షయవ్యాధిని ప్రారంభ దశలోనే పరీక్షలు చేసుకుని వాటి నివారణకు సరైన సమయంలో చికిత్స తీసుకుంటే వ్యాధి తగ్గుతుందన్నారు.ఈ కార్యక్రమంలో సి హెచ్ వో ఉమాదేవి, ఎ ఎన్ ఎం గీతా రాణి, ఆశాకార్యకర్తలు భానుప్రియ, లక్ష్మిదేవి, గౌతమి, డి ఈ వో సెల్వి, ప్రభు సిబ్బంది గ్రామస్థులు పాల్గొన్నారు.

# శ్రీ బ్రహ్మసూత్ర మరకత శివాలయంలో ఎమ్మెల్యే పూజలు

**శంకర్పల్లి,ఏప్రిల్ 10,మన సాక్షి:**



శంకర్పల్లి మండల పరిధిలోని చందిప్ప గ్రామ శివారులో గల 11 వ శతాబ్దానికి చెందిన మహిమగల శ్రీ బ్రహ్మసూత్ర మరకత శివాలయంలో శుక్రవారం జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్ స్వామి వారికి ప్రత్యేక పూజలు అభిషేకం చేశారు. దేవస్థానానికి చేరుకున్న ఎమ్మెల్యేకు ఆలయ నిర్వాహకులు, అర్చకులు సంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు. ఆలయ అర్చకులు శివ సాయి ప్రసాద్ వేద మంత్రోచ్చారణల మధ్య ప్రత్యేక ఆశీర్వచనం అందజేయగా, ఆలయ కమిటీ చైర్మన్ గోపాల్ రెడ్డి ఎమ్మెల్యేను స్వామివారి శేష వస్త్రంతో ఘనంగా సత్కరించి, స్వామివారి చిత్రపటాన్ని బహుకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలందరూ సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో సుభిక్షంగా జీవించాలని స్వామి వారిని ప్రార్థించినట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో శాంతి, సామరస్యం, అభివృద్ధి మరింత పెరుగాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా కొంతసేపు ఆలయ ప్రాంగణంలో గడిపి, అక్కడి ఆధ్యాత్మిక వాతావరణాన్ని ఆస్వాదించారు.ఈ దర్శన కార్యక్రమంలో ఆయన వెంట స్థానిక నాయకులు, అనుచరులు, ఆలయ వైస్ చైర్మన్ శేఖర్, కార్యదర్శి జనార్ధన్ పాల్గొన్నారు.

# బ్రహ్మానంద రెడ్డికి ఘన సన్మానం



**రామసముద్రం ఏప్రిల్ 10 మన సాక్షి:**

అన్నమయ్య జిల్లా రామసముద్రం మండలంలోని చౌక్కాండ్లపల్లె గ్రామపంచాయతీ పురాండ్లపల్లె గ్రామానికి చెందిన బ్రహ్మానంద రెడ్డిని మదనపల్లె నియోజకవర్గం సమన్వయకర్త ఎస్ నిస్సార్ అహ్మద్ ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం మదనపల్లె వై ఎస్ ఆర్ సి పి కార్యాలయంలో గజమాల, శాలువకప్పి ఘనంగా సన్మానం చేశారు . ఈ సందర్భంగా నిస్సార్ అహ్మద్ మాట్లాడుతూ రామసముద్రం మండలం చౌక్కాండ్ల గ్రామపంచాయతీ పురాండ్ల పల్లె గ్రామంలో జన్మించి, విద్యాబ్యాసం అదే గ్రామంలో విద్యా అభ్యసించి, ఉన్నత చదువులు మదనపల్లి, హైదరాబాద్ చేసి స్విట్జర్లాండ్ దేశంలో స్థిరపడి, వై యస్ ఆర్ సి పి కి ఎనలేని సేవలందించి జగనన్న మెప్పు పొంది, ఆ దేశ కన్వీనర్ గా ఎంపిక కావడం మన నియోజకవర్గానికే గర్వకారణమని కష్టపడే కార్యకర్తకు మన వైసీపీ పార్టీ ఇచ్చే గౌరవాన్ని సూచిస్తోందని వైసీపీ పార్టీ అభ్యున్నతికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని కోరారు . బ్రహ్మానంద రెడ్డి మాట్లాడుతూ నాకు జరిగిన ఈ ఘన సన్మానం జీవితాంతం మరిచిపోలేనని, ఈ సన్మానం తన బాధ్యతను మరింత పెంచిందని, పార్టీ కోసం, ప్రజలు అభిమానులు కోసం ఎల్లప్పుడూ కష్టపడుతానని అందుబాటులో ఉంటానని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ కేశవరెడ్డి, జడ్ పీ టి సి సి హెచ్ రామచంద్రా రెడ్డి, ఎం పి పి వెంకటరమణ రెడ్డి, మండల పరిశీలకులు తట్టి శ్రీనివాసులు రెడ్డి,పురాండ్లపల్లె ఈశ్వర్ రెడ్డి, స్టేట్ బిసి జనరల్ సెక్రటరీ గెవన్న, కొండూరు కృష్ణా రెడ్డి,తిమ్మారెడ్డి దర్శన్ గౌడ్ మండలంవైసీపీ బిసి అధ్యక్షులు రెడ్డి వీరే గౌడ్,వైసీపీ మండలం మైనారిటీ అధ్యక్షులు సర్దార్ బాషా,రాధారెడ్డి ,తిప్పరాజు, యూత్ వింగ్ అధ్యక్షులు బాలాజీ, జవహర్ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# స్టాటిస్టిక్స్ సబ్జెక్టు పట్ల విద్యార్థులకు ఉన్న భయాందోళనను తొలగించడమే కర్తవ్యం..!

**మిర్యాలగూడ, ఏప్రిల్ 10, మన సాక్షి:**



కేఎన్ఎమ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల అర్థశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బేసిక్ స్టాటిస్టిక్స్ ఇన్ టీచింగ్ ఆఫ్ ఎకనామిక్స్ అనే అంశంపై రెండు రోజుల జాతీయ వర్క్ షాప్ ముగింపు జరిగినది. రెండవ రోజు కార్యక్రమంలో భాగంగా హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ అసోసియేట్ ప్రొఫెసర్ ఇన్ ఎకనామిక్స్ డాక్టర్ చిట్టెడి కృష్ణారెడ్డి రిసోర్స్ పర్సన్ గా విచ్చేసి ఫ్రీక్వెన్సీ,క్రిమిలేటివ్ ఫ్రీక్వెన్సీ అనే రెండు స్టాటిస్టిక్స్ టాపిక్స్ పైన అధ్యాపకులకు విస్తృత ఉపన్యాసాన్ని కొనసాగించారు. స్టాటిస్టిక్స్ అనేది స్కూల్ ఎడ్యుకేషన్ నుంచి ఉన్నత విద్య వరకు విద్యార్థులు ప్రత్యేక చొరవ తీసుకొని ఈ సబ్జెక్టును నేర్చుకోవాలని ఈ సందర్భంగా ప్రొఫెసర్ కృష్ణారెడ్డి తెలియజేశారు.ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసినటువంటి ప్రొఫెసర్ ఇంద్రకాంత్ ఉస్మానియా యూనివర్సిటీ రిటైర్డ్ ప్రొఫెసర్ అధ్యాపకులు ఉద్దేశించి ప్రసంగించి వారికి టైం సిరీస్ ఎనాలసిస్ అనే టాపిక్ పైన క్లాస్ నిర్వహించడంతో పాటు మెటీరియల్ కూడా అందజేశారు. ప్రొఫెసర్ ఇంద్రకాంత్ మాట్లాడుతూ పూర్వకాలంలో స్టాటిస్టిక్స్ సబ్జెక్ట్ అనేది కొద్ది మంది మాత్రమే చదువుకునే సబ్జెక్టుగా ఉండిందని కాలక్రమంలో స్టాటిస్టిక్స్ సబ్జెక్ట్ అనేది కేవలం మాథ్స్ స్టాటస్టిక్స్ విద్యార్థులు మాత్రమే కాకుండా సోషల్ స్టడీస్,లిటరేచర్ సైకాలజీ ఇలా అన్ని శాస్త్రాలలో స్టాటిస్టిక్స్ అనేది గొప్పగా అభివృద్ధి చెందిన సబ్జెక్ట్ అని చదువు రాని వ్యక్తులు కూడా తమ జీవితంలో రోజువారి వ్యవహారాలలో ఈ స్టాటిస్టిక్స్ ను ఉపయోగిస్తున్నారని ఈ సందర్భంగా తెలియజేశారు.

ఈ వర్క్ షాప్ కు హాజరైనటువంటి అధ్యాపకులు ఇక్కడ నేర్చుకున్నటువంటి విషయాలను ముఖ్యంగా స్టాటిస్టిక్స్ సబ్జెక్టు పట్ల ఉన్న భయాందోళనలను విద్యార్థులకు తొలగించాలని అది ఉపాధ్యాయుల కర్తవ్యం అని తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ ఇంద్రకాంత్ మాట్లాడుతూ కేఎన్ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాల అర్థశాస్త్ర విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ అయిన డాక్టర్ గుమ్మడి నరేష్ ఆధ్వర్యంలో వరుస క్వాంటిటీ టు టెక్నిక్స్,స్టాటిస్టిక్స్ సబ్జెక్టుల పట్ల అధ్యాపకులకు ట్రైనింగ్ నిర్వహించడం పట్ల ఆయన ప్రత్యేకమైన శుభాకాంక్షలు తెలియజేశారు. అధ్యాపకులు యొక్క ముఖ్య కర్తవ్యం విద్యార్థులకు స్టాటిస్టిక్స్ పట్ల ఉన్న భయాందోళనలను తొలగించటమే ఈ వర్క్ షాప్ యొక్క ముఖ్య ఉద్దేశం అని ఈ వర్క్ షాప్ ద్వారా నేర్చుకున్నటువంటి విషయాలను విద్యార్థులకు సులభంగా అర్థమయ్యేటట్టుగా స్టాటిస్టిక్స్ ని బోధించాలని ఈ వర్క్ షాప్ కు హాజరైన అధ్యాపకులు అందరూ కృషి చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. అంతేకాక కళాశాల నుంచి విశేష కృషిని కొనసాగిస్తున్న కళాశాల ప్రిన్సిపల్ భీమార్జున రెడ్డిని ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో రెండు రోజుల స్టాటిస్టిక్స్ వర్క్ షాప్ కు సంబంధించి లంచ్ స్పాన్సర్ చేసినటువంటి గాయత్రి రైస్ ఇండస్ట్రీస్ ప్రొప్రైటర్ అయిన ముత్యాల సాంబశివరావు పాల్గొన్నారు.కేఎన్ఎం కళాశాల తలపెట్టే అకాడమిక్ కార్యక్రమాలకు తమ వంతు సహాయం ఎప్పుడూ ఉంటుందని ఈ సందర్భంలో గాయత్రి రైస్ ఇండస్ట్రీస్ రైస్ మిల్ అధినేత ముత్యాల బాబు రావు ప్రిన్సిపాల్ కి హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ భీమార్జునా రెడ్డి మాట్లాడుతూ కేఎన్ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహిస్తున్న ఈ ట్రైనింగ్ ప్రోగ్రామ్కు విచ్చేసిన అధ్యాపకులు అందరినీ ప్రత్యేకంగా అభినందించి భవిష్యత్తులో కూడా కేఎన్ఎం నిర్వహించే కార్యక్రమాలకు ఇదే స్ఫూర్తితో హాజరు కావలసిందిగా తెలంగాణ రాష్ట్రం నుంచి వివిధ జిల్లాల నుంచి హాజరైనటువంటి అధ్యాపకులకు సూచనలు చేశారు. కార్యక్రమాన్ని దిగ్విజయంగా నిర్వహించిన వర్క్ షాప్ డైరెక్టర్ డాక్టర్ గుమ్మడి నరేష్ ను ప్రిన్సిపాల్, భీమార్జునా రెడ్డి అభినందించారు. ఈ సందర్భంగా వర్క్ షాప్ డైరెక్టర్ డాక్టర్ గుమ్మడి నరేష్ మాట్లాడుతూ రెండు రోజులపాటు ఎంతో మంది మేధావులైన రిసోర్స్ పర్సన్ కేఎన్ఎమ్ కళాశాలకు విచ్చేసి అధ్యాపకులకు ట్రైనింగ్ నిర్వహించడం పట్ల సంతోషంగా ఉన్నదని ఈ కార్యక్రమానికి సహాయ సహకారాలు అందించిన తెలంగాణ ఉన్నత విద్యా మండలికి,రిసోర్స్ పర్సన్స్ కు మరియు కళాశాల ప్రిన్సిపల్ భీమార్జున్ రెడ్డికి అలాగే కళాశాల ఉద్యోగి ఎల్లవేళలా అభివృద్ధి కార్యక్రమాలకు అండగా ఉంటున్న శ్రీ నంద్యాల శేఖర్ రెడ్డికి తెలంగాణ నుండి వివిధ కళాశాల నుండి ఆన్ డ్యూటీ మీద విచ్చేసిన అధ్యాపకులకు అలాగే గాయత్రి రైస్ ఇండస్ట్రీస్ అధినేత ముత్యాల బాబురావుకి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.కేంద్రంలో నిర్వహిస్తున్న కార్యక్రమాలన్నింటికీ సహకరిస్తున్న అధ్యాపక అధ్యాపకేతర బృందానికి మీడియా మిత్రులకు ధన్యవాదాలు తెలియజేశారు.

## ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించడమే లక్ష్యం

**శేరిలింగంపల్లి, ఏప్రిల్ 10,మన సాక్షి:**



ప్రజల మౌలిక సదుపాయాల కల్పనే లక్ష్యంగా గచ్చిబౌలి డివిజన్ అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు మాజీ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి తెలిపారు. శుక్రవారం ఆయన అధికారులతో కలిసి గోపనపల్లి, సాయిరాం నగర్ కాలనీల్లో పర్యటించి, నెలకొన్న సీసీ రోడ్డు మరియు డ్రైనేజీ సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.రోడ్ల దుస్థితి, మురుగునీటి నిల్వపై కాలనీవాసులు ఫిర్యాదు చేయడంతో జలమండలి, జీహెచ్ఎంసీ అధికారులతో కలిసి సమస్యలను పరిశీలించారు.డ్రైనేజీ మరమ్మతులు, సీసీ రోడ్ల నిర్మాణ పనులను యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని అధికారులను ఆదేశించారు. పాత ఓపెన్ నాలాల స్థానంలో ఆర్.సి.సి పైపులైన్లు వేసి, మురుగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతామని హామీ ఇచ్చారు.ఆదర్శ కాలనీలు: డివిజన్‌లోని అన్ని బస్తీలను సమస్య రహిత ఆదర్శవంతమైన కాలనీలుగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని ఆయన పేర్కొన్నారు.?ఈ కార్యక్రమంలో జలమండలి మేనేజర్ ఈశ్వర్ కుమార్, సూపర్వైజర్ సురేష్, స్థానిక నాయకులు రమేష్, శేఖర్, శ్రీశైలం, నర్సింగ్ రావు మరియు కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా అంబేద్కర్ విగ్రహావిష్కరణ

**శేరిలింగంపల్లి,ఏప్రిల్ 10,మన సాక్షి:**



మియాపూర్ బస్ డిపో-2 వద్ద డా. బి.ఆర్. అంబేద్కర్ విగ్రహాన్ని చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి, బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రవికుమార్ యాదవ్ కలిసి ఘనంగా ఆవిష్కరించారు.ఆర్.టి.సి యూనియన్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య సహా పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.?కొండా విశ్వేశ్వర్ రెడ్డి (ఎంపీ, చేవెళ్ల): అంబేద్కర్ కేవలం ఒక కులానికో,వర్గానికో పరిమితమైన నాయకుడు కాదు. ఆయన దేశం గర్వించదగ్గ గొప్ప మేధావి. ఆయన ఆశయాలు అందరికీ ఆదర్శం.రవికుమార్ యాదవ్ (బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి) సామాజిక న్యాయం కోసం పోరాడిన మహానుభావుడు అంబేద్కర్. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు కాంతి కిరణ్, కాంచన కృష్ణ, మాల మహానాడు అధ్యక్షుడు చెన్నయ్య, డిపో మేనేజర్ వెంకటేష్, ఆర్.టి.సి యూనియన్ నాయకులు యాదయ్య, లక్ష్మయ్య,స్థానిక బీజేపీ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## న్యాయం జరిగే వరకు పోరాటం ఆపొద్దు..!

**మిర్యాలగూడ, ఏప్రిల్ 10, మన సాక్షి:**



పోరాటాలు చేయటం వల్లనే పాలకులు దిగివస్తారని ఇది చారిత్రక సత్యమని గతంలో జరిగిన తెలంగాణ సాయుధ పోరాటం గాని, తెలంగాణ సాధన ఉద్యమాలు రుజువు చేశాయని పోరాటం న్యాయం జరిగే వరకూ చేయాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి తెలిపారు. గత మూడు రోజులుగా స్థానిక విద్యుత్ సబ్ స్టేషన్ ముందు ఆర్టిజన్ కార్మికులు చేస్తున్న సమ్మెకు శుక్రవారం జూలకంటి మద్దతు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలకు ముందు రాష్ట్ర ముఖ్యమంత్రి నాడు జరిగిన అన్ని ఉద్యమాలలో పాల్గొని సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చి నేడు విస్మరించాలని విమర్శించారు. విద్యుత్ సంస్థ లాభాల్లో నడవడానికి ఆర్టిజన్ కార్మికులు చేస్తున్న 14 గంటల పని విధానమే అందుకు నిదర్శనం అన్నారు. కార్మికులు కోరుతున్నది గొంతెమ్మ కోరికలు కావని అనువార్యంగా వారి డిమాండ్లను అంగీకరించి సమ్మె విరమింప చేయాలని కోరారు.రాష్ట్రవ్యాప్తంగా 23 వేల పైగా ఆర్టిజన్ కార్మికులు పనిచేస్తున్నారని వీరందరినీ రెగ్యులర్ చేస్తామని గతంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ హామీ ఇచ్చారని అది నేటికీ అమలు కాకపోవడం దురదృష్టకరవానన్నారు. ఆర్టిజన్లు చేస్తున్న సమ్మెకు ప్రజాదరణ ఉందని దీన్ని గమనించి ప్రభుత్వం దిగివచ్చి వారి న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు గబ్బికార్ మల్లేష్ గౌతమ్ రెడ్డి,మంగారెడ్డి రవి నాయక్,సైదులు,ఆర్టిజన్ నాయకులు అశోక్,మధు,ఆనంద్, షఫీ,ఖాన్,దేవేందర్ రెడ్డి,లలిత తదితరులు పాల్గొన్నారు.

## మృతి చెందిన రైతు కుటుంబానికి 5 లక్షల ఆర్థిక సహాయం



**నారాయణపేట టౌన్, ఏప్రిల్ 10, మన సాక్షి :**

నారాయణపేట జిల్లా విద్యుత్ కార్యలయం లో శుక్రవారం జిల్లా అధికారుల చేతుల మీదుగా విద్యుత్ షాక్ తో మృతి చెందిన రైతు భార్యకు 5 లక్షల చెక్కును అందజేశారు. దన్వాడ మండలం మందిపల్లి గ్రామానికి చెందిన రైతు కావాలి కృష్ణయ్య విద్యుత్ షాక్ తో 2022 సంవత్సరంలో మృతి చెందారు.ఈ విషయాన్ని ఈ ఆర్ సి లో చైర్మన్ దృష్టి కి తీసుకోపోవడం జరిగింది . భారతీయ కిసాన్ సంఘం నాయకులు తెలిపిన సందర్భంగా రైతు భార్య వసంత కు 5లక్షల తక్షణ సహాయం అందించారు.ఈ కార్యక్రమంలో కార్యక్రమం లో ఏ ఈ మొగులప్ప, బి కే ఎస్ జిల్లా కార్యదర్శి అనంత రెడ్డి, పట్టణ అధ్యక్షుడు ఆకుల వెంకటప్ప ,జిల్లా సహాయ కార్యదర్శి మల్లికార్జున్, అవసలోని పల్లి రాజు, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## ఐమాక్స్ లైట్ ప్రారంభం



**కుల్కచర్ల, ఏప్రిల్ 10,మన సాక్షి:**

వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల పరిధిలోని అంతారం గ్రామంలో నూతనంగా గ్రామ పంచాయతీ నిధుల ద్వారా అంబేద్కర్ విగ్రహం దగ్గర ఐమాక్స్ లైట్స్ ను గ్రామ సర్పంచ్ పడమటి పృథ్వీరాజ్ గౌడ్ మరియు ఉప సర్పంచ్ నాగేరి శ్యామలమ్మ భీమయ్యల చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది. అనంతరం గ్రామ సర్పంచ్ పృథ్వీరాజ్ గౌడ్, ఉప సర్పంచ్ నాగేరి శ్యామలమ్మ భీమయ్య, పార్టీ అధ్యక్షులు పాల విష్ణువర్ధన్ రెడ్డి లకు ఘనంగా శాలువతో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పడమటి అంజిల య్య గౌడ్, ఉప సర్పంచ్ నాగేరి శ్యామలమ్మ భీమయ్య, వార్డ్ మెంబర్ గడ్డమీద వెంకట నరసింహులు, బ్యాగరీ అమృతమ్మ, దగ్గుల రవి, జోగు శాంతమ్మ, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పాల విష్ణువర్ధన్ రెడ్డి, ఇందిరమ్మ కమిటీ సభ్యులు ఎంఏ జలీల్, బోయిని సాయన్న,బ్యాగారి తిరుపతయ్య, ఎస్సీ సెల్ అధ్యక్షులు దప్పు రాములు, యువ నాయకులు గడ్డమీది వెంకట్ రాములు, వర్క్ ఇన్స్పెక్టర్ దగ్గుల రాజు, నాగేరి వెంకట్ ప్రసాద్, నాగేరి వెంకట రాములు, భరత్ కుమార్, మిద్దె వెంకట రాములు, పేరుమల్ల శశిరేందర్ గౌడ్, దండెం అంజిలయ్య వార్ల నర్సింలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ టీచర్లకు మొబైల్ ఫోన్ల పంపిణీ

**శేరిలింగంపల్లి,ఏప్రిల్ 10,మన సాక్షి:**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక -- 99 రోజుల కార్యాచరణ కార్యక్రమం, పోషణ అభియాన్ లో భాగంగా శుక్రవారం మియాపూర్‌లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ ముఖ్య అతిథిగా హాజరై సిడిపిఓ కవిత,మాజీ కార్పొరేటర్లతో కలిసి 80 మంది అంగన్వాడీ టీచర్లకు మొబైల్ ఫోన్లు, 4 మంది దివ్యాంగులకు స్కూటీలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ఆరోగ్య తెలంగాణ లక్ష్యంతో పోషణ లోపం నిర్మూలనకు కట్టుబడి ఉందని తెలిపారు. అంగన్వాడీ టీచర్లు మరింత సమర్థవంతంగా సేవలు అందించేందుకు మొబైల్ ఫోన్లు ఉపయోగపడతాయని, సమాచార మార్పిడి, రోజువారీ కార్యక్రమాల నిర్వహణ, పిల్లల బోధనలో ఇవి కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. అర్హులైన దివ్యాంగులకు స్కూటీలు అందించడం ద్వారా వారి దైనందిన జీవన విధానం సులభతరం చేయడమే లక్ష్యమని పేర్కొన్నారు.

అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లలకు ఉచిత యూనిఫార్మ్‌లు, పాఠ్యపుస్తకాలు అందిస్తున్నామని, మధ్యాహ్న భోజన పథకం ద్వారా సమయానికి పౌష్టికాహారం అందించాల్సిన బాధ్యత అందరిపై ఉందని తెలిపారు.కార్యక్రమంలో తాజా మాజీ కార్పొరేటర్లు ఉప్పలపాటి శ్రీకాంత్, నార్నె శ్రీనివాసరావు, సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి నాయకులు రఘునందన్ రెడ్డి, గంగాధర్, ప్రసాద్, అక్బర్ ఖాన్, నరేందర్ బల్లా, సూపర్‌వైజర్లు కోమలి,మాధురి,జ్యోతి, నాగమణి, సువర్ణ, శ్రీలత అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

## యోగాతోనే సంపూర్ణ ఆరోగ్యం

**- జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్**



**నారాయణపేట టౌన్, ఏప్రిల్ 10, మన సాక్షి :**

యోగ చేయడం ద్వారా సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని, రోజూవారి జీవనశైలిలో యోగ ప్రక్రియను ఒక భాగంగా దినచర్య అలవర్చుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్,బిజెపి రాష్ట్ర క్రమశిక్షణ సంఘం సభ్యుడు నాగురావు నామాజీ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రానికి సమీపంలోని సింగారం మలుపు దారి వద్ద గల వృత్తి నైపుణ్య శిక్షణా కేంద్రంలో ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక' హెల్త్ వీక్ లో భాగంగా హోమియోపతి పితామహుడు డాక్టర్ క్రిస్టి యన్ ఫ్రెడరిక్ శామ్యూల్ హానిమాన్ 271వ జయంతిని పురస్కరించుకుని ప్రపంచ హోమియోపతి ( ఆయుష్ డే ) దినోత్సవ యోగ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ జిల్లా అదనపు కలెక్టర్లు ఫణీంద్ర రెడ్డి, శ్రీను తో కలిసి హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సంద ర్భంగా కలెక్టర్ ప్రతీక్ జైన్ మాట్లాడుతూ యోగా చేయ డం ద్వారానే సంపూర్ణమైన ఆరోగ్యం సాధ్యమవుతుందని ప్రజల దినచర్యలో యోగా ఒక భాగంగా అలవర్చుకో వాలని ఉదయం గంట పాటు యోగ చేయడం ద్వారా శరీరం మెదడు చురుకుగా పనిచేస్తాయని తెలిపారు.బిజెపి రాష్ట్ర క్రమశిక్షణ సంఘం సభ్యుడు నాగురావు నామాజీ మాట్లాడుతు యోగా జీవితంలో భాగం కావాలని అన్నారు.ఈ కార్యక్రమంలో అధికారులు, రాజకీయ ప్రముఖులు, వైద్యులు, ఆరోగ్య శాఖ ఉద్యోగులు, నర్సింగ్ కళాశాల విద్యార్థినులు, ఆశా కార్యకర్తలు, పతంజలి సభ్యులుఆయుష్ సిబ్బంది, యోగాసనాలు వేసి అందర్నీ ఉత్తేజపరిచారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ శివారెడ్డి, డి ఎం హెచ్ ఓ డాక్టర్ జయ చంద్రమోహన్, డిఆర్డిఏ మొగులప్ప, యోగా శిక్షకులు సురేష్, మెడికల్ కళాశాల విద్యార్థులు, మహిళా సంఘాల సభ్యులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## లాంఛనంగా ఐకేపీ కేంద్రాలు ప్రారంభం

**తుంగతుర్తి,ఏప్రిల్ 10, మన సాక్షి:**



తుంగతుర్తి నియోజకవర్గం పరిధిలోని మద్దిరాల మండల పరిధిలోని గోరంట్ల గ్రామంలో రైతులకు మేలు చేయాలనే ఉద్దేశంతో నాటి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఐకెపి లను ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగింది. కావున రైతులు సద్వినియోగం చేసుకోవాలని మాట్లాడుతూ రైతులు ధాన్యం బాగా ఆరపోసి తేమయంత్రాలు, ప్యాడి క్లీనర్లు, కాంటాలు, టార్పాలిన్లు, గన్ని బ్యాగులు కొరత లేకుండా చూడాలి అని సెంటర్ నిర్వాహకులకు ఆదేశించారు. ధాన్యాన్ని ఆరబెట్టి తేమశాతం తక్కువగా ఉండేవిధంగా తూర్పారబెట్టి ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలన్నారు. నాణ్యతా ప్రమాణాలు పాటించిన ప్రతి ధాన్యం గింజను కొనుగోలు చేస్తామన్నారు.గ్రేడ్-ఏ ధాన్యానికి రూ. 2389, సాధారణ రకం ధాన్యానికి రూ.2369 మద్దతు ధర పొందాలన్నారు. వ్యవసాయ అధికారుల వద్ద ఉన్న వరి కోతల వివరాల ఆధారంగా రైతుల ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకెళ్లేలా ప్రణాళిక చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు యెలిమినేటి అజయ్ కుమార్ మండల పార్టీ అధ్యక్షుడు తుంగతుర్తి మార్కెట్ చైర్మన్ గిరిధర్ రెడ్డి ముక్కాల అవిలమల్లు యాదవ్ ఎమ్మార్వో,ఎంపీడీవో స్థానిక సర్పంచ్ అంగిరేకుల రామ్మూర్తి గ్రామశాఖ అధ్యక్షులు కంట్లం మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సురేష్ గౌడ్ యూత్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి కోడి కుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## విలేకరి గంగాధర్ పార్థివదేహానికి పలువురు నివాళులు

**రామసముద్రం,ఏప్రిల్ 10,మన సాక్షి:**






అన్నమయ్య జిల్లా మదనపల్లె పట్టణంలో విలేకరిగా పని చేస్తున్నా గంగాధర్ గుండెపోటుతో మృతి చెందిన విషయం తెలియగానే వారి ఇంటి వద్దకు వెళ్ళి గంగాధర్ పార్థివదేహానికి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే షాజాహాన్ బాషా,వైసీపీ సమన్వయ కర్త నిసార్ అహ్మద్, మదనపల్లె సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎస్.రెడ్డీ సాహెబ్ లు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంచి వ్యక్తిగా గుర్తింపు పొందిన గంగాధర్ అకాల మృత్యువు కబలించడం దురదృష్టకరమన్నారు.

## అరైవ్ అలైవ్" రోడ్డు భద్రత వారోత్సవాలు

**నల్లగొండ, ఏప్రిల్ 10, మన సాక్షి:**



నల్లగొండ జిల్లా వ్యాప్తంగా "ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక"లో భాగంగా "అరైవ్ అలైవ్" రోడ్డు భద్రత ప్రత్యేక వారోత్సవ కార్యక్రమాలు ఈ నెల 13 నుండి 18 వరకు వారం రోజులపాటు నిర్వహించనున్నట్లు జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ కార్యక్రమాల అమలుపై జిల్లా పోలీస్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన జిల్లా ఎస్పీ, రోడ్డు ప్రమాదాల నివారణ, ట్రాఫిక్ నియమాల అమలు, ప్రజల్లో రోడ్డు భద్రతపై అవగాహన పెంపు లక్ష్యంగా అన్ని శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు, డ్రైవర్ సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు సమన్వయంతో కార్యక్రమాలను విజయవంతం చేయాలని సూచించారు.వారం రోజులపాటు గ్రామాల్లో రోడ్డు భద్రత కమిటీలు ఏర్పాటు చేయడం, ప్రమాదాలకు కారణమయ్యే రోడ్ల సమస్యలు, బ్లైండ్ స్పాట్స్ గుర్తించడం,జీబ్రా క్రాసింగ్‌లు, హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయడం వంటి చర్యలు చేపట్టనున్నారు. అలాగే పాఠశాలల్లో విద్యార్థులకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించడం, హెల్మెట్, సీట్‌బెల్ట్ వినియోగంపై ప్రచారం నిర్వహించడం జరుగుతుందన్నారు.అదేవిధంగా ఆటో, బస్, టాక్సీ, స్కూల్ బస్ డ్రైవర్లపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించడం, డ్రైవర్లకు కంటి చూపు పరీక్షలు, డ్రైవింగ్ లైసెన్స్,వాహన పత్రాల తనిఖీలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. రోడ్డు ప్రమాదాల సమయంలో అత్యవసర స్పందనపై గోల్డెన్ అవర్ శిక్షణ కార్యక్రమాలు నిర్వహించి, పోలీస్ సిబ్బంది, అంబులెన్స్ డ్రైవర్లు, వాలంటీర్లకు ఫస్ట్ ఎయిడ్ పై అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు.ఈ "అరైవ్ అలైవ్" రోడ్డు భద్రత వారోత్సవ కార్యక్రమాల్లో జిల్లా ప్రజలు, విద్యార్థులు, డ్రైవర్లు, స్వచ్ఛంద సంస్థలు చురుకుగా పాల్గొని రోడ్డు భద్రత నియమాలను పాటించి ప్రమాదాల నివారణకు సహకరించాలని కోరారు.

# ప్రజా సంక్షేమం తెలుగుదేశంతోనే సాధ్యం

**రామసముద్రం ఏప్రిల్ 10,మన సాక్షి:**



పార్టీతో పాటు ప్రజా ఆరోగ్యంపై దృష్టి సారించాలి పార్టీతో పాటు కార్యకర్తలు ప్రజా ఆరోగ్యం పై కూడా దృష్టి సారించాలని, రాజంపేట నియోజకవర్గంలో అభివృద్ధి సంక్షేమంతో పాటు ప్రజలకు మంచి ఆరోగ్యం అందించేలా అనేక ఉచిత వైద్య శిబిరాలను ఏర్పాటు చేయబోతున్నామని, అందులో భాగంగా 16వ తేదీ రాజంపేటలో నిర్వహించే ఉచిత కంటి వైద్య శిబిరానికి పెద్ద ఎత్తున ప్రజలు హాజరై అవకాశాన్ని సద్వినియోగపరుచుకునేలా కార్యకర్తలు గ్రామ గ్రామాన కంటి సమస్యలు ఉన్నవారిని ఉచితంగా వైద్యం పొందేలా చర్యలు తీసుకోవాలని, స్వచ్ఛంద సంస్థలు, టిడిపి కార్యకర్తలు తలచుకుంటే మనం చేసే మంచి పని ప్రజలందరికీ ఉపయోగపడుతుందని రాజంపేట టిడిపి ఇన్చార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు తెలియజేశారు. కూటమి ప్రభుత్వ పాలనలో రాష్ట్రం ప్రగతి బాటలో పయనిస్తుందని నియోజకవర్గ వ్యాప్తంగా ప్రాధాన్యత ప్రకారం ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు తెలియజేశారు. శుక్రవారం నియోజకవర్గ పార్టీ కార్యాలయం నందు తెలుగుదేశం పార్టీ నాయకులతో పార్టీ సమీక్షా సమావేశాన్ని చమర్తి జగన్ మోహన్ రాజు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ శ్రేణులు నిత్యం ప్రజల్లో ఉంటూ ప్రజలతో మమేకమై వారి సమస్యలు తెలుసుకుని సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. అదేవిధంగా చమర్తి మాట్లాడుతూ ఆరోగ్య రాజంపేటే లక్ష్యంగా ఈనెల 16 వ తేదీన మెగా ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని చమర్తి జగన్ మోహన్ రాజు ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పార్లమెంట్ నియోజకవర్గ మండల పార్టీ అధ్యక్షులుప్రధాన కార్యదర్శులు క్లస్టర్ యూనిట్ గ్రామబూత్ స్థాయి నాయకులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ధాన్యం అమ్మిన రైతులకు బోనస్ జమ చేయాలి

**గరిడేపల్లి,ఏప్రిల్ 10,మన సాక్షి:**

అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి రావటానికి రైతులకు ఇచ్చిన హామీ ప్రకారం రైతులు దాన్యం ఎక్కడ అమ్ముకున్నా క్వింటాకు 500 రూపాయల బోనస్ ఇచ్చి తాను ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పోకల వెంకటేశ్వర్లు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. శుక్రవారం గరిడేపల్లి మండల కేంద్రంలో మాట్లాడుతూ,ఎన్నికల సమయంలో రైతు కుటుంబాల ఓట్ల కోసం ఏదైతే హామీ ఇచ్చి, వారి చేత ఓట్లు వేయించుకొని అధికారం లోకి వచ్చారో, అధికారం లోకి వచ్చిన తర్వాత ఇచ్చిన హామీని నిలబెట్టుకొని రైతులకు క్వింటాకు 500 రూపాయలు ఇవ్వవలసినది పోయి,ఏవోవో కుంటి సాకులు చెప్పి పైసలు ఇవ్వకుండా తప్పించుకొని, రైతులను మోసం చేయాలని చూడటం తగదని ఆయన అన్నారు. రైతులు పండించిన దాన్యానికి క్వింటాకు 500 రూపాయల బోనస్ ఇచ్చి రైతులను ఆదుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

# ఆసుపత్రి నిర్మాణ పనులను వేగవంతం చేయాలి

**ఆమనగల్లు,ఏప్రిల్ 10,మన సాక్షి:**



ఆమనగల్లు పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి భవన నిర్మాణ పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా కాంట్రాక్టర్లు చర్యలు తీసు కోవాలని జిల్లా ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రామ్మోహన్ రెడ్డి సూచించారు. శుక్రవారం ఆమనగల్లు పట్టణ కేంద్రంలో కొనసాగుతున్న ప్రభుత్వ ఆసుపత్రి భవన నిర్మాణ పనులను డిఈ కోటయ్య తో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఈఈ మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన వైద్య సేవలను మరింత అందు బాటులో ఉంచేందుకు ప్రభుత్వం కోట్ల రూపాయల వ్యయంతో 50 పడకల ప్రభుత్వ ఆసుపత్రి, నిర్మాణానికి రూ. 17.50 కోట్లు వెచ్చిస్తున్నట్లు తెలిపారు. వైద్య రంగాన్ని బలోపేతం చేస్తూ ప్రజలకు మరింత చేరువలో వేగవంతమైన వైద్య సేవలు అందించేందు కు ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. పనుల్లో నాణ్యత లోపం ఉండవద్దని వేగవంతంగా పనులు చేయాలని ఆయన కాంట్రాక్టర్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో కేఎన్ఆర్ సేవాదళంవ్యవస్థాపక అధ్యక్షులు మెకానిక్ బాబా, సైట్ ఇంచార్జ్ శంకర్,బాలకృష్ణ,గడిగే శీను,లు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ నూతన కార్యవర్గం బాధ్యతల స్వీకారం



**వెల్దండ,ఏప్రిల్ 10,మన సాక్షి:**

వెల్దండ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నూతన కార్యవర్గం బాద్యతల స్వీకార సమావేశం అట్టహాసంగా జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన డీసీసీ కార్యవర్గంలో జిల్లా పార్టీ ఉపాధ్యక్షుడుగా మండలానికి చెందిన భూపతి రెడ్డి, కార్యదర్శులుగా మూడావత్ మోతిలాల్ నాయక్, బాణావత్ శంకర్ నాయక్ మరియు మండల పార్టీ అధ్యక్షుడిగా మూడవ హరికిషన్ నాయక్ లు ఎన్నికైన సందర్భంగా.. వారి ప్రమాణ స్వీకార మహోత్సవానికి కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, రాష్ట్ర పొల్యూషన్ కమిటీ సభ్యులు ఠాకూర్ బాలాజీ సింగ్ లు ముఖ్య అతిథిగా హాజరై నూతన కార్యవర్గాన్ని పుష్పగుచ్ఛం అందజేసి, శాలువాలతో ఘనంగా సత్కరించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ అధ్యక్షులు పర్వత్ రెడ్డి, సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్, ఉప సర్పంచ్ బస్నమోని శ్రీను ముదిరాజ్,జిల్లా సేవాదళ్ ఉపాధ్యక్షులు కొయ్యల పుల్లయ్య, మాజీ ఎంపీటీసీ చల్ల వెంకట్ రెడ్డి, మాజీ సర్పంచ్ రామచంద్రయ్య, వివిధ గ్రామాల సర్పంచులు, ప్రజా ప్రతినిధులు, యువ నాయకులు కొమ్ము అంజయ్య, కడారి శ్రీనివాస్ యాదవ్, జయరాం నాయక్, గుత్తి చంద్రశేఖర్, పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పేదల ప్రభుత్వంపై ప్రతిపక్షాల బురద రాజకీయం

**వారికంటిన బురదను మాకు అంటించే ప్రయత్నం**

**సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

ఖమ్మం,: ప్రతిపక్షానికి చెందిన కొంతమంది వారికి అంటిన బురదని అధికార పార్టీకీ, అధికార పార్టీ నాయకులకు అంటించాలని చూస్తున్నారని ఎవరు ఎన్ని కారుకూతలు కూసినా భవిష్యత్తు లో ఇందిరమ్మ ప్రభుత్వంని ప్రజలు దీవించడానికి సిద్ధంగా ఉన్నారని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. శుక్రవారం నాడు ఖమ్మం జిల్లా కూసుమంచి మండలం చేగొమ్మలో 1.52 కోట్లతో నిర్మించిన ప్యాక్స్ గోదాములను ప్రారంభించారు. అలాగే మండలంలో 191 మంది లబ్దిదారులకు మంజూరైన రూ. 58.58 లక్షల విలువైన చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఎవరు ఎన్ని అవాకులు చవాకులు పేలిన ఈ ప్రభుత్వం పేదవారికి అండగా ఉంటుందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా రైతులు పండించిన ప్రతి గింజను కొనుగోలు చేస్తామని ధాన్యం కొన్న వారం రోజుల్లోనే రైతుల ఖాతాలో నగదు జమ చేస్తున్నామని తెలిపారు. రైతును రాజు చేయడమే ప్రభుత్వ ప్రధాన సంకల్పమని పేర్కొన్నారు. కేవలం నాలుగు నెలల్లోనే రూ. 20,670 కోట్ల మేర రుణమాఫీ చేసి చరిత్ర సృష్టించామని ఏడాదికి ఎకరానికి రూ. 12 వేలు అందిస్తూ, సన్న వడ్లకు రూ. 500 బోనస్ ఇస్తున్నామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా కొత్త గా 3.80 లక్షల మందికి పాస్ పుస్తకాలను అందజేశామన్నారు. ధరణి తో రైతులు ఇబ్బందులు పడ్డారని దాన్ని బంగాళాఖాతంలో వేసి భూ భారతి తీసుకొచ్చామని తెలిపారు. అనంతరం వెంకటాపురంలో దేపంగి శ్రీకాంత్ నిర్మించుకున్న ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశంలో పాల్గొన్న మంత్రి.. అర్హులైన ప్రతి పేదవాడికి సొంతింటి కల నెరవేరుస్తామని హామీ ఇచ్చారు. మంత్రి వెంట జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, సీపీ సునీల్ దత్, మునిసిపల్ చైర్‌పర్సన్ పోకబత్తిని అనిత, పాలేరు ప్రత్యేక అధికారి రమేష్, ఆర్డీఓ శ్రీనివాస్, వ్యవసాయ అధికారి పుల్లయ్య, తహసీల్దార్ సైదులు, ఎంపీడీఓ, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# నేత్రదానంతో ఇద్దరికి చూపునిచ్చిన 92 ఏళ్ల వృద్ధురాలు

**ఆమనగల్లు,ఏప్రిల్ 10,మన సాక్షి:**



లయన్స్ క్లబ్ ఆమనగల్లు ఆధ్వర్యంలో హైదరాబాద్లో మరణానంతరం కూడా మరొకరి జీవితంలో వెలుగులు నింపవచ్చని నిరూపించారు. హైదరాబాద్‌కు చెందిన 92 ఏళ్ల అర్థం తిరుపతమ్మ ఆమె మరణం తర్వాత కుటుంబ సభ్యుల అంగీకారంతో నేత్రాలను సేకరించి ఎల్.వి.ప్రసాద్ కంటి ఆసుపత్రికి అందజేసి నట్లు లయన్స్ క్లబ్ ఆమనగల్లు ప్రతినిధులు తెలిపారు. ఘటన వివరాలు హైదరాబాద్‌లోని వెంగళరావు నగర్‌కు చెందిన అర్థం తిరుపతమ్మ (92) శుక్రవారం ఉదయం కన్నుమూశారు. సమాచారం అందుకున్న లయన్స్ క్లబ్ జిల్లా చైర్మన్లు కండె ఓంకారం జూలూరు రమేష్ క్షేత్రస్థాయికి చేరుకుని కుటుంబ సభ్యులను నేత్రదానం వైపు ప్రోత్సహించారు. వారి అంగీకారంతో ఎల్వి.ప్రసాద్ కంటి ఆసుపత్రి సిబ్బంది సహకారంతో నేత్రాలను విజయ వంతంగా సేకరించారు. అవగాహన అవసరంఈ సందర్భంగా లయన్స్ క్లబ్ అధ్యక్షులు కె.గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ సమాజంలో అవయవ దానం నేత్ర దానంపై ఇంకా అవగాహన పెరగాల్సిన అవసరం ఉందన్నారు. నియోజక వర్గ స్థాయిలో అవగాహన శిబిరాలు ఏర్పాటు చేస్తామని నేత్ర దానం చేసిన తిరుపతమ్మ కుటుంబానికి క్లబ్ తరపున అండగా ఉంటామని ప్రకటించారు.

# కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ

**ఆమనగల్లు,ఏప్రిల్ 10,మన సాక్షి:**



ప్రభుత్వం అందించే కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ ఒక వరం లాంటిదని స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి చెప్పారు. శుక్రవారం ఆమనగల్లు పట్టణ కేంద్రంలోని రైతు వేదికలో కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ లబ్ధి దారులకు ఆయన చెక్కులను పంపిణీ చేశారు. మహిళల ఆర్థిక అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తున్నట్లు వివరించారు. పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పొల్యూషన్ బోర్డ్ మెంబర్ ఠాకూర్ బాలాజీ సింగ్, మున్సిపల్ ఛైర్మన్ పత్యానాయక్, వైస్ చైర్మన్ తల్లోజు గీత ఆచారి, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ యాట గీత నర్సింహ, వైస్ చైర్మన్ గూడూరు భాస్కర్ రెడ్డి, సింగల్ విండో చైర్మన్ గంప వెంకటేష్, తహసిల్దార్ ఫహీం ఖాద్రి, డైరెక్టర్ వస్పుల శ్రీశైలం, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నర్సింహ, మండల అధ్యక్షుడు తెల్గమల్ల జగన్, పట్టణ అధ్యక్షుడు వస్పుల మానయ్య, కౌన్సిలర్ అనిత శ్రీనివాస్ రెడ్డి, ఆదివాసి రాష్ట్ర నాయకులు కృష్ణ నాయక్, మాజీ వైస్ చైర్మన్ గుర్రం కేశవులు, అవ్వారి శివలింగం, పూసల సత్యం, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వస్పుల శ్రీకాంత్, ఎన్ఎస్ఈయుఐ రాష్ట్ర కార్యదర్శి ఎండి ఫరీద్, మెకానిక్ బాబా, విజయ్ నాయక్, దేవరశెట్టి మహేష్, కుమార్ గౌడ్, షాబొద్దీన్, శేఖర్ గౌడ్, ఇమ్రాన్ బాబా, రూపం వెంకట్ రెడ్డి, శివ, శ్రీధర్ నాయక్,ఆనంద్, పులికంటి మైసయ్య, మహేష్,లు పాల్గొన్నారు.

# డిజిపి ఎదుట లొంగిపోయిన కేశాలు




హైదరాబాద్: తెలంగాణ పోలీసుల ఎదుట మావోయిస్టు అగ్రనేత, పీపుల్స్ లిబరేషన్ గెరిల్లా ఆర్మీ డిప్యూటీ కమాండర్ సోడిమల్ల కేశాలు లొంగిపోయారు. అతనితోపాటు మొత్తం 42 మంది మావోయిస్టులు సరెండర్ అయ్యారు. ఛత్తీస్‌గఢ్- తెలంగాణ సరిహద్దుల్లోని కర్రెగుట్టల నుంచి వచ్చి వీరంతా లొంగిపోయారు. ములుగు, భూపాలపల్లి మీదుగా పోలీసుల వద్దకు వెళ్లి లొంగిపోతున్నట్లు ప్రకటించారు. అనంతరం సరిహద్దుల నుంచి పోలీసులు వీరిని వాహనాల్లో హైదరాబాద్‌కు తరలించారు. మావోయిస్టు నేత హిడ్మా గెరిల్లాను వదిలి దండకారణ్య స్పెషల్ జోన్ కమిటీకి వెళ్లిన తర్వాత బెటాలియన్ బాధ్యతలను బడ్సే దేవాకు, కేశాలుకు అప్పగించారు. అయితే, కొన్ని రోజులు కిందటే కమాండర్ దేవా.. తెలంగాణ పోలీసుల ఎదుట లొంగుపోయారు. ఆ తర్వాత బెటాలియన్ బాధ్యతలు నిర్వహిస్తున్న సోడిమల్ల కేశాలు సైతం తాజాగా శుక్రవారం లొంగిపోయారు. ఇతనికి సోడిమల్ల అలియాస్ కేశాలు అలియాస్ నిఖిల్ వంటి పేర్లున్నాయి. ఈ మేరకు తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డి ప్రెస్ మీట్ నిర్వహించారు. మొత్తం 42 మంది మావోయిస్టులు ఆయుధాలతో లొంగిపోయినట్లు తెలిపారు. వీరిలో గెరిల్లా బెటాలియన్ కమాండర్ సోడిమల్ల అలియాస్ కేశాలు అలియాస్ నిఖిల్ ఉన్నారని వెల్లడించారు. తెలంగాణ పోలీసుల ఎదుట ఆయుధాలు, బంగారంతో లొంగిపోయి జనజీవన స్రవంతిలో కలిసినట్లు చెప్పారు. 36 తుపాకులు, ఐదు ఏకే 47లు, నాలుగు ఎస్ఎల్ఆర్‌లు, 1,007 తూటాలతో పోలీసులు ముందు మావోలు లొంగిపోయినట్లు పేర్కొన్నారు. అలాగే 800 గ్రాముల బంగారం సైతం అప్పగించినట్లు వెల్లడించారు. వీరి లొంగుబాటుతో అత్యంత కీలకమైన పీపుల్స్ లిబరేషన్ గెరిల్లా ఆర్మీ పూర్తిగా కనుమరుగైనట్లు డీజీపీ శివధర్ రెడ్డి ప్రకటించారు. గత ఏడాదిన్నర కాలంలో 763 మంది మావోయిస్టులు లొంగిపోయినట్లు డీజీపీ శివధర్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం 42 మంది మావోయిస్టులు ఆయుధాలతో సహా డీజీపీ ఎదుట లొంగిపోయారు. వీరిలో బెటాలియన్ డిప్యూటీ కమాండర్ కేశాలు కూడా ఉన్నారు. ఛత్తీస్‌గఢ్‌లో కూంబింగ్ పెరగడంతో మావోయిస్టులు తెలంగాణ పోలీసులను ఆశ్రయించారు. లొంగిపోయిన వారిలో ఒక్కరు మాత్రమే తెలంగాణకు చెందివారు కాగా.. ఎక్కువమంది ఛత్తీస్‌గఢ్‌కు చెందినవారే. ‘లొంగిపోయిన వారికి పునరావాస ప్యాకేజీ కింద రూ. 1.93 కోట్లు అందజేస్తున్నాం. సీఎం ఆదేశాల మేరకు ఆరోగ్యకార్డులు అందజేస్తాం. తెలంగాణకు చెందిన వాళ్లు సెంట్రల్ కమిటీలో 11 మంది ఉండేవారు. ఇప్పుడు ఇద్దరున్నారు. స్టేట్ కమిటీలో తెలంగాణ వాళ్లు 24 మంది ఉండేవారు. ఇప్పుడు ఇద్దరే ఉన్నారు. వాళ్లు కూడా లొంగిపోవాలని పిలుపునిస్తున్నాం అని డీజీపీ శివధర్‌రెడ్డి పేర్కొన్నారు.

# సమస్యల పై డిప్యూటీ కమిషనర్‌కు వినతి

**శేరిలింగంపల్లి,ఏప్రిల్ 10,మన సాక్షి:**




అంజయ్య నగర్ డివిజన్ పరిధిలోని వివిధ ప్రజా సమస్యలను పరిష్కరించాలని కోరుతూ డివిజన్ నాయకుడు ఆంజనేయులు సాగర్ శుక్రవారం డిప్యూటీ కమిషనర్ ఎన్. బాలకృష్ణను కలిసి వినతి పత్రం అందజేశారు. ?ఈ సందర్భంగా ఆంజనేయులు సాగర్ మాట్లాడుతూ డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో నెలకొన్న ప్రధాన సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. వినతి పత్రంలో పేర్కొన్న ప్రధానాంశాలు ఇవే ?అంజయ్య నగర్, సిద్ధిక్ నగర్, రాజీవ్ నగర్, బంజారా గుల్షన్ నగర్, పీజేఆర్ నగర్ ప్రాంతాల్లో వీధి దీపాలు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, తక్షణమే కొత్త లైట్లను ఏర్పాటు చేయాలని కోరారు. ?స్మశాన వాటిక అభివృద్ధి: అంజయ్య నగర్ స్మశాన వాటిక అభివృద్ధి పనులు నత్తనడకన సాగుతున్నాయని, అధికారులు చొరవ తీసుకుని పనులను త్వరితగతిన పూర్తి చేయాలని విన్నవించారు. ?స్థానికుల సౌకర్యార్థం ఫుట్ ఓవర్ బ్రిడ్జ్ సమస్యను కూడా పరిష్కరించాలని కోరారు. వినతి పత్రం స్వీకరించిన డిప్యూటీ కమిషనర్ ఎన్. బాలకృష్ణ సానుకూలంగా స్పందించారు. సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి, యుద్ధ ప్రాతిపదికన పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు సిహెచ్. సురేష్ సాగర్, పి. లక్ష్మయ్య సాగర్, రామకృష్ణ సాగర్, రోహిత్ సాగర్, కొండయ్య మరియు ఇతర కార్యకర్తలు పాల్గొన్నారు.

# వివాదంలో మోనాలిసా పెళ్లి



లక్నో: కుంభమేళాలో ఒక్క ఫోటోతో రాత్రికి రాత్రే సోషల్ మీడియా స్టార్‌గా మారిన గిరిజన యువతి మోనాలిసా ఇప్పుడు తీవ్ర వివాదంలో చిక్కుకుంది. ఆమె ప్రేమ వివాహం చట్టపరమైన సమస్యల్లో పడడంతో చర్చనీయాంశంగా మారింది. సోషల్ మీడియాలో వైరల్ అయిన మోనాలిసా, అనంతరం ఫర్మన్ ఖాన్ అనే వ్యక్తిని ప్రేమించి వివాహం చేసుకుంది. అయితే ఈ పెళ్లి చట్టబద్ధతపై అనుమానాలు వ్యక్తమవడంతో విచారణ ప్రారంభమైంది. జాతీయ షెడ్యూల్డ్ తెగల కమిషన్ రంగంలోకి దిగి దర్యాప్తు చేపట్టగా, అసలు విషయం మోనాలిసా మైనర్ అని తేలింది. మహేశ్వర్ ప్రభుత్వ ఆసుపత్రి రికార్డుల ప్రకారం మోనాలిసా 2009 డిసెంబర్ 30న జన్మించినట్లు తేలింది. అంటే 2026 మార్చిలో వివాహం జరిగే సమయానికి ఆమె వయస్సు కేవలం 16 సంవత్సరాలు మాత్రమే. వివాహానికి కనీస వయస్సు లేకపోవడంతో, ఆమె భర్తపై పోలీసులు పోక్సో చట్టం కింద కేసు నమోదు చేశారు. ఈ కేసులో మరో సంచలన అంశం కూడా బయటపడింది. పెళ్లి జరిపించేందుకు మోనాలిసా పుట్టిన తేదీని మారుస్తూ నకిలీ ధృవీకరణ పత్రాలు సృష్టించినట్లు దర్యాప్తులో తేలింది. 2008లో పుట్టినట్లు చూపిస్తూ తప్పుడు సర్టిఫికెట్ల ఆధారంగా కేరళలోని ఆలయంలో వివాహం నిర్వహించినట్లు అధికారులు గుర్తించారు. ఈ వ్యవహారంలో కొన్ని సంస్థల ప్రమేయం ఉన్నట్లు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇది సాధారణ ప్రేమ వివాహం కాదని, ముందస్తుగా ప్రణాళికాబద్ధంగా చేసిన చర్యగా అధికారులు పరిశీలిస్తున్నారు. కేరళ నుంచి మధ్యప్రదేశ్ వరకు విస్తరించిన ఈ కేసును విచారణ బృందం కేవలం 72 గంటల్లోనే కీలకంగా ఛేదించింది. మహేశ్వర్ మున్సిపల్ అధికారులు ఇచ్చిన పాత జనన ధృవీకరణ పత్రాన్ని రద్దు చేయాలని ఆదేశాలు జారీ అయ్యాయి. మోనాలిసా తల్లిదండ్రులు సమర్పించిన కుల ధృవీకరణ పత్రాల ద్వారా ఆమె షెడ్యూల్డ్ తెగకు చెందిన మైనర్ బాలిక అని కూడా నిర్ధారితమైంది. మైనర్ బాలికని వివాహం చేసుకున్నందుకు ఫర్మన్ ఖాన్ ప్రస్తుతం తీవ్రమైన చట్టపరమైన ఇబ్బందులను ఎదుర్కొంటున్నాడు. పోక్సో చట్టం కింద కేసు నమోదు కావడంతో అతనిపై కఠిన చర్యలు తీసుకునే అవకాశం ఉంది.

# డెకాయిట్ నిర్మాతపై సమంత ఎమోషనల్ పోస్ట్ రిలీజ్‌కు ముందే భారీ

అంచనాలను సొంతం చేసుకున్న డెకాయిట్ సినిమా ప్రస్తుతం టాలీవుడ్‌లో హాట్ టాపిక్‌గా మారింది.

రిలీజ్‌కు ముందే భారీ అంచనాలను సొంతం చేసుకున్న డెకాయిట్ సినిమా ప్రస్తుతం టాలీవుడ్‌లో హాట్ టాపిక్‌గా మారింది. కంటెంట్‌పై నమ్మకంతో రూపొందిన ఈ సినిమా, దేశీయంగానే కాకుండా ఓవర్సీస్ మార్కెట్‌లో కూడా మంచి అడ్వాన్స్ బుకింగ్స్ నమోదు చేసుకుంటూ ట్రేడ్ వర్గాల్లో ఆసక్తిని పెంచుతోంది. ఎూ క్రియేషన్స్ బ్యానర్‌పై రూపొందిన ఈ సినిమా, ఓ వైపు కమర్షియల్ అంచనాలు పెంచుతుండగా, మరోవైపు భావోద్వేగ అనుబంధాలతో కూడిన కథనంగా కూడా నిలుస్తోంది.ఈ సినిమా చుట్టూ మరింత చర్చకు దారితీసిన అంశం స్టార్ హీరోయిన్ సమంత చేసిన ఎమోషనల్ పోస్ట్. డెకాయిట్ సినిమా నిర్మాత సుప్రియ యార్లగడ్డపై ఆమె వ్యక్తపరిచిన ఎమోషనల్ బాండింగ్ మూవీకి కొత్త హైప్‌ను తీసుకువచ్చింది. “నీ కష్టం, నీ పట్టుదల నాకు తెలుసు” అంటూ సుప్రియను ఉద్దేశిస్తూ సమంత తన పోస్ట్ లో పేర్కొనడం కేవలం ప్రమోషన్ కోసమే కాకుండా, ఒక నిజమైన గౌరవాన్ని ప్రతిబింబించింది. సుప్రియా యార్లగడ్డ ప్రయాణం కూడా ఈ సినిమా విజయకథలో ముఖ్య భాగంగా నిలుస్తోంది. తన తండ్రి స్థాపించిన ఎూ క్రియేషన్స్ బ్యానర్‌ను మళ్లీ తెరపైకి తీసుకురావడం ద్వారా ఆమె ఒక ఉమెన్ ప్రొడ్యూసర్‌గా ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంటున్నారు. ఇండస్ట్రీలో మహిళలకు ఉన్న సవాళ్ల మధ్య, కంటెంట్‌పై నమ్మకంతో తీసుకున్న ఈ నిర్ణయం ఆమెను ప్రేరణాత్మక వ్యక్తిగా నిలబెడుతోంది. ఫ్యామిలీ లెగసీని కొనసాగిస్తూ కొత్త తరానికి అనుగుణంగా ప్రాజెక్ట్‌ను నిర్మించడం ఆమె విజన్‌ను స్పష్టంగా చూపిస్తోంది.ఇక డాకోయిట్ కు వస్తున్న ఇండస్ట్రీ సపోర్ట్ కూడా విశేషమే. ఇప్పటికే పలువురు హీరోలు, నిర్మాతలు ఈ సినిమాకు మద్దతు తెలపగా, ఇప్పుడు సమంత కూడా ఆ జాబితాలో చేరడం ఈ ప్రాజెక్ట్‌పై ఉన్న నమ్మకాన్ని మరింత బలపరిచింది. ఒక సినిమా విడుదలకు ముందే ఇంత విస్తృత స్థాయిలో సపోర్ట్ రావడం అరుదైన విషయంగా చెప్పాలి. బజ్ విషయానికి వస్తే, రిలీజ్‌కు ముందే ఈ సినిమా రికార్డ్ స్థాయి క్రేజ్‌ను సంపాదించింది. అడ్వాన్స్ టికెట్ సేల్స్ మంచి స్థాయిలో ఉండటం, ఆడియన్స్‌లో ఉన్న ఆసక్తిని సూచిస్తోంది. ఇది కేవలం స్టార్ పవర్ వల్ల వచ్చినది కాకుండా, కంటెంట్‌పై ఉన్న నమ్మకం కారణమనే అభిప్రాయం ట్రేడ్ వర్గాల్లో వినిపిస్తోంది. ూశ్రీంశీ =ముఎ – రష్మిక.. దాన్ని లైఫ్ లో ఎప్పటికీ మర్చిపోలేరా? అడివి శేష్ మరోసారి కంటెంట్ డ్రివెన్ స్టోరీతో ప్రేక్షకుల ముందుకు వస్తున్నారు. తన కెరీర్‌లో విభిన్నమైన కథల ఎంపికతో ప్రత్యేక గుర్తింపు పొందిన ఆయన, ఈ సినిమాతో మరో స్ట్రాంగ్ స్క్రిప్ట్‌ను అందిస్తారా అన్న ఆసక్తి నెలకొంది. పైగా మృణాల్ లాంటి టాలెంటెడ్ భామ హీరోయిన్‌గా ఉండటం కూడా ఈ సినిమాకు మరింత బలాన్ని చేకూరుస్తోంది. మొత్తంగా చూస్తే, డెకాయిట్ కు ఇండస్ట్రీ సపోర్ట్ మరియు బాక్సాఫీస్ హైప్ కలిసి ఈ సినిమాను మస్ట్ వాచ్‌గా మార్చుతున్నాయి.





# కథలో బలం లేకున్నా కథనంలో కొత్తదనం

డెకాయిట్‌గా ఫర్వాలేదనిపించిన అడవిశేష్

అడివి శేష్ డబుల్ హ్యాట్రిక్ విజయాలతో జోరు మీదున్నారు. పైగా 'మేజర్'తో జాతీయ స్థాయిలోనూ గుర్తింపు తెచ్చుకున్నాడు. దీంతో ఇప్పుడాయన నుంచి రానున్న 'డెకాయిట్'పై ఇటు దక్షిణాదిలోనూ.. అటు ఉత్తరాదిలోనూ మంచి అంచనాలు ఏర్పడ్డాయి. హరిదాస్ (అడివి శేష్) ఓ హత్య కేసులో 13 ఏళ్లుగా జైలు జీవితం అనుభవిస్తుంటాడు. ఓరోజు తనని కడప జైలు నుంచి మారుస్తుండగా పోలీసుల నుంచి తప్పించుకుంటాడు. దీనికోసం ఇషాద్ భాయ్ (అతుల్ కులకర్ణి) అతనికి సాయం చేస్తాడు. హరి అలా తప్పించుకోగానే తనని దుబాయ్ పంపేందుకు అన్ని ఏర్పాట్లు చేయగా.. దానికోసం ఇంకా రూ.60లక్షలకు పైగా డబ్బు అవసరమవుతుంది. అయితే అతను దుబాయ్‌కి వెళ్లేలోపు తనకు అవసరమైన డబ్బు సంపాదించడంతో పాటు మరో పని కూడా చేయాలనుకుంటాడు. తనని జైలు పాలయ్యేలా చేసిన తన మాజీ ప్రేయసి సరస్వతి అలియాస్ జూలియట్ (మృణాల్ ఠాకూర్)పై పగ తీర్చుకోవాలని నిర్ణయించుకుంటాడు. ఈక్రమంలోనే ఆమెను వెతుక్కుంటూ ఇంటికెళ్లగా ఓ ఆరేళ్ల కూతురి తల్లిగా దర్శనమిస్తుంది సరస్వతి. ఆమె భర్త భాస్కర్ (వైభవ్) తీవ్ర అనారోగ్యానికి గురై ఆస్పత్రి పాలై ఉంటాడు. తన ప్రాణాలు కాపాడాలంటే ఆమెకు రూ.1కోటి డబ్బు అవసరం. ఆమె పరిస్థితిని చూసిన హరి.. తన ఆర్థిక అవసరాన్ని అడ్డం పెట్టుకునే దెబ్బ కొట్టాలని ఓ ప్రణాళిక రచిస్తాడు. హరిని సరస్వతి హత్య కేసులో ఎందుకు ఇరికించింది? దీనికి ఆమె భర్త భాస్కర్‌కు ఉన్న లింకేంటి? ఈ కథలో సీఐ స్వామి అలియాస్ రాంబాబు (అనురాగ్ కశ్యప్), కరుణ హాస్పిటల్స్ ఛైర్మన్ (ప్రకాశ్ రాజ్), మల్లి (కామాక్షి భాస్కర్ల) పాత్రలకు ఉన్న ప్రాధాన్యత ఏంటన్నదే కథ. అడివి శేష్ సినిమా అనగానే ప్రేక్షకుల్లో బలమైన భరోసా కనిపిస్తుంది. తను ఓ కథ ఎంచుకున్నాడంటే తప్పకుండా అందులో ఏదో వైవిధ్యత ఉంటుందని.. థ్రిల్‌కు ఏ లోటు ఉండదని అందరి నమ్మకం. ఇక ఈసారి 'డెకాయిట్'కి తనే స్వయంగా కథ, స్క్రీన్‌ప్లే అందించాడనే సరికి దీనిపై ప్రేక్షకుల్లో అంచనాలు మరింత రెట్టింపయ్యాయి. కథ, కథనాల్లో మరీ అంత కొత్తదనమేమీ లేకపోయినా కొన్ని మెరుపులతో ఆ లోటు తెలియనీయలేదు. ఓ కులాంతర ప్రేమకథకు.. తనదైన శైలిలో ట్విస్ట్‌లు, టర్న్‌లు జోడించి ఓ మాస్ యాక్షన్ సినిమాని ఆవిష్కరించే ప్రయత్నం చేశారు శేష్ . హీరో ఎప్పుడైతే జైలు నుంచి తప్పించుకుంటాడో అక్కడి నుంచి సినిమా వేగం పుంజుకుంటుంది.




# డెకాయిట్..అడవి శేష్ కెరీర్‌లో అత్యుత్తమ ప్రదర్శన

నటుడు నాని ప్రత్యేక అభినందనలు

అడివి శేష్, మృణాల్ ఠాకూర్ ప్రధాన పాత్రల్లో నటించిన రొమాంటిక్ క్రైమ్ థ్రిల్లర్ 'డెకాయిట్' శుక్రవారం ప్రపంచవ్యాప్తంగా విడుదలై పాజిటివ్ టాక్‌తో దూసుకుపోతుంది. ఈ నేపథ్యంలో నేచురల్ స్టార్ నాని ఈ చిత్రంపై ప్రశంసల వర్షం కురిపించాడు. అడివి శేష్ కెరీర్‌లోనే ఇది అత్యుత్తమ ప్రదర్శన అని, 'డెకాయిట్' ఒక నిజమైన బ్లాక్ బస్టర్ అని ఎక్స్ వేదికగా కొనియడారు. 'డెకాయిట్' సినిమా ప్రీమియర్ చూసిన అనంతరం నాని తన ఎక్స్ ఖాతాలో స్పందిస్తూ, 'డెకాయిట్.. ఒక నిజమైన బ్లాక్ బస్టర్! ఈ థియేట్రికల్ ఎక్స్‌పీరియన్స్‌ను అస్సలు మిస్ కావద్దు. అడివి శేష్ అద్భుతంగా నటించాడు, తన కెరీర్‌లో ఇదే బెస్ట్ పెర్ఫార్మెన్స్. అడివి శేష్‌కు, రచయిత అబ్బూరి రవి గారికి, స్క్రీన్ ప్లే విభాగానికి నా అభినందనలు అని నాని పేర్కొన్నారు. అలాగే హీరోయిన్ మృణాల్ ఠాకూర్‌ను ఉద్దేశించి మాట్లాడుతూ, 'మృణాల్.. ఈ పాత్రలో నువ్వు చాలా అందంగా లీనమైపోయావు. నీ ఖాతాలో మరో గొప్ప సినిమా చేరింది' అని ప్రశంసించారు. చిత్ర దర్శకుడు షనీల్ డియో పనితీరును, సంగీతాన్ని మరియు విజువల్స్‌ను నాని ప్రత్యేకంగా మెచ్చుకున్నారు. నిర్మాత సుప్రియ యార్లగడ్డ ఈ ఏడాదిలోనే ఒక అద్భుతమైన చిత్రాన్ని నిర్మించారని నాని కొనియాడారు. నాని చేసిన పోస్ట్‌పై అడివి శేష్ స్పందిస్తూ, థాంక్యూ సో మచ్ బిగ్ బ్రో. మీ రివ్యూ చూశాక మా టీమ్ అంతా చాలా ఉత్సాహంగా ఉన్నారు. మీ మాటలు నాకు ఎంతో ప్రత్యేకం. నిజంగా నా మనసు నిండిపోయిందని కృతజ్ఞతలు తెలిపారు. ఈ సినిమాకు ప్రీమియర్ నుంచే పాజిటివ్ రివ్యూలు వస్తుండటంతో 'డెకాయిట్' బాక్సాఫీస్ వద్ద




# నటుడు ప్రభాస్ లెజెండ్

దురంధర్ దర్శకుడు ఆదిత్యధర్ కితాబు

బాలీవుడ్ సెన్సేషన్ డైరెక్టర్ ఆదిత్య ధర్ మన రెబల్ స్టార్ ప్రభాస్ కు 'లెజెండ్' అంటూ కితాబిచ్చేశారు. రెబల్ స్టార్.. ఇండియాస్ బిగ్గెస్ట్ సూపర్ స్టార్ ఇవి ప్రభాస్ ను ఫ్యాన్స్ ముద్దుగా పిలుచుకునే పేర్లు. ఈశ్వర్ తో మొదలైన ప్రభాస్ జర్నీ నేడు దేశం గర్వించే రేంజ్ కు చేరుకుంది. కానీ మన డార్లింగ్ చాలా సింపుల్ గా కూల్ గా ఉంటాడు తప్ప స్టార్‌డమ్ గురించి ఎప్పుడూ గొప్పలు చెప్పుకోరు. ఎంతటి వారైనా ప్రభాస్ తో కలిసి వర్క్ చేసారంటే ప్రేమలో పడిపోవాల్సిందే. తాజాగా ఇటీవల సందీప్ రెడ్డి వంగాతో కలిసి 'ధురంధర్ 2' సినిమాను వీక్షించారు ప్రభాస్. అయితే, సినిమా చూసి సైలెంట్‌గానే వెళ్ళిపోయాడు డార్లింగ్. కనీసం సోషల్ మీడియాలో రివ్యూ కూడా ఇవ్వలేదు. కానీ, ఆ సినిమా దర్శకుడు ఆదిత్య ధర్ స్పందించిన తీరు ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. సందీప్ రెడ్డి వంగా చేసిన పోస్ట్‌కు రిప్లై ఇచ్చిన ఆదిత్య.. 'ది లెజెండ్ ప్రభాస్ సర్‌కి నా ప్రేమను తెలియజేయండి' అంటూ ట్వీట్ చేశారు. ఇక్కడి నుంచి సోషల్ మీడియాలో లెజెండ్ ప్రభాస్ ట్యాగ్స్ ఓ రేంజ్‌లో ట్రెండ్ అవుతున్నాయి. ఇప్పటికే సందీప్ రెడ్డి వంగా ఆయనను 'ఇండియాస్ బిగ్గెస్ట్ సూపర్ స్టార్' అనే బిరుదు ఇచ్చారు. ఇప్పుడు మరో సంచలన దర్శకుడు ఆదిత్య ధర్ ఏకంగా 'ది లెజెండ్' అని ట్యాగ్ ఇవ్వడంతో.. రెబల్ స్టార్ ఫ్యాన్స్ సోషల్ మీడియాలో రచ్చ రచ్చ చేస్తున్నారు. ఆదిత్య ధర్ లాంటి దర్శకులు ప్రభాస్ పట్ల చూపిస్తున్న ఈ గౌరవం చూస్తుంటే, ఆయన కేవలం ఒక నటుడు మాత్రమే కాదు, ఇండియన్ సినిమాకు ఒక బ్రాండ్ అని కామెంట్స్ చేస్తున్నారు.



# మైఖేల్ జాక్సన్ బయోపిక్ ట్రైలర్ విడుదల విడుదల

ప్రపంచవ్యాప్తంగా సంగీత ప్రియులు ఎంతగానో ఎదురుచూస్తున్న పాప్ రారాజు మైఖేల్ జాక్సన్ బయోపిక్ 'మైఖేల్' ఫైనల్ ట్రైలర్‌ను చిత్రయూనిట్ తాజాగా విడుదల చేసింది . ఈ ప్రతిష్టాత్మక చిత్రంలో మైఖేల్ జాక్సన్ మేనల్లుడు జాఫర్ జాక్సన్ టైటిల్ రోల్ పోషిస్తుండగా, ట్రైలర్‌లో ఆయన బాడీ లాంగ్వేజ్, డ్యాన్స్ మూమెంట్స్ మరియు లుక్ అచ్చం మైఖేల్ జాక్సన్‌ను తలపిస్తుండటం విశేషం. దర్శకుడు ఆంటోయిన్ ఫుక్వా తెరకెక్కించిన ఈ ట్రైలర్‌లో 'బీట్ ఇట్', 'థ్రిల్లర్', 'బిల్లీ జీన్' వంటి ఐకానిక్ సాంగ్స్ ప్రదర్శనలతో పాటు, మైఖేల్ వ్యక్తిగత జీవితంలోని భావోద్వేగ అంశాలను, బాల్యంలో ఆయన ఎదుర్కొన్న సంఘర్షణలను మరియు వివాదాలను ఎంతో ఆకట్టుకునేలా చూపించారు. ఆస్కార్ విజేత గ్రాహమ్ కింగ్ నిర్మించిన ఈ చిత్రంలో కోల్‌మన్ డొమింగో, నియా లాంగ్, మైల్స్ టెల్లర్ వంటి హాలీవుడ్ ప్రముఖ నటీనటులు కీలక పాత్రలు పోషించారు.




# దసరాకు రిలీజ్ చేసేలా .. ఫౌజీ షూటింగ్ స్పీడ్

ఈ ఏడాది ఆరంభంలో రాజాసాబ్‌తో ఫ్లాప్ ఇచ్చిన రెబల్ స్టార్ ప్రభాస్.. ఇదే ఏడాదిలో సాలిడ్ హిట్ ఇవ్వాలని డిసైడ్ అయ్యాడు. ప్రభాస్ నుంచి 'ఫౌజీ' సినిమా ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. సీతారామం తర్వాత దర్శకుడు హను రాఘవపూడి తెరకెక్కిస్తున్న ఈ సినిమా సెకండ్ వరల్డ్ వార్ బ్యాక్ డ్రాప్‌లో రూపొందుతోంది. ఇప్పటికే మేజర్ పార్ట్ షూటింగ్ కంప్లీట్ చేసుకుంది. అఫీషియల్‌గా ప్రకటించనప్పటికీ.. వచ్చే దసరాకు ఫౌజీని విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు మేకర్స్. కానీ ఈ ఏడాది డిసెంబరు పోస్ట్‌పోన్ అయ్యే ఛాన్స్ ఉందనే టాక్ వినిపిస్తోంది. అయితే చిత్ర యూనిట్ మాత్రం ఈ సినిమాను ముందుగా అనుకున్న సమయానికే ప్రేక్షకులకు అందించాలని పట్టుదలతో ఉంది. ఇందుకోసం నిర్మాణ పనులను ముమ్మరం చేస్తూ ఏకకాలంలో షూటింగ్‌ను పూర్తి చేసేలా ప్రణాళికలు సిద్ధం చేసింది. షెడ్యూల్ ప్రకారం సినిమాను పూర్తి చేయడం కోసం మేకర్స్ 'సెకండ్ యూనిట్'ను కూడా రంగంలోకి దించినట్టుగా తెలుస్తోంది. ప్రస్తుతం ఒక వైపు ప్రధాన తారాగణంపై దర్శకుడు హను రాఘవపూడి అత్యంత కీలకమైన సన్నివేశాలను చిత్రీకరిస్తుండగా, మరోవైపు ఈ సెకండ్ యూనిట్ సినిమాలోని యాక్షన్ ఎపిసోడ్స్‌ను షూట్ చేస్తోందట. ఇలా రెండు యూనిట్‌లతో పని చేయడం వల్ల సమయం ఆదా అవ్వడమే కాకుండా, క్వాలిటీ విషయంలో కూడా ఎక్కడా రాజీ పడకుండా అవుట్‌పుట్ వస్తుందని టీమ్ భావిస్తోంది. కాబట్టి.. దసరాకు ఫౌజీ రిలీజ్ డేట్ ఫిక్స్ అయినట్టే. కాకపోతే.. మేకర్స్ నుంచి ఈ విషయంలో అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.




# కొరియన్ కనకరాజు నుంచి కమ్సాహంనిదా' పాట ప్రోమో




మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్, దర్శకుడు మేర్లపాక గాంధీ కాంబినేషన్‌లో వస్తున్న లేటెస్ట్ క్రేజీ ప్రాజెక్ట్ 'కొరియన్ కనకరాజు' . ఇండో-కొరియన్ నేపథ్యంలో హారర్-కామెడీ జోనర్‌లో తెరకెక్కుతున్న ఈ సినిమా మ్యూజికల్ ప్రమోషన్స్‌ను చిత్ర బృందం ఘనంగా ప్రారంభించింది. ఈ చిత్రంలోని మొదటి పాట 'కమ్సాహంనిదా' ప్రోమోను తాజాగా విడుదల చేయగా, దీనికి విశేష స్పందన లభిస్తోంది. సంగీత దర్శకుడు ఎస్. థమన్, వరుణ్ తేజ్ మరియు దర్శకుడు మేర్లపాక గాంధీ మధ్య సాగే ఫన్నీ సంభాషణలతో కూడిన ఈ ప్రోమో యూట్యూబ్‌లో ట్రెండింగ్‌గా నిలిచింది. మెలోడీ కింగ్ సిద్ శ్రీరామ్ ఆలపించిన ఈ పూర్తి పాటను ఏప్రిల్ 11న విడుదల చేయనున్నట్లు మేకర్స్ ప్రకటించారు. ఈ చిత్రంలో వరుణ్ తేజ్ సరసన రితికా నాయక్ కథానాయికగా నటిస్తుండగా, స్టార్ కమెడియన్ సత్య కీలకమైన వినోదాత్మక పాత్రలో అలరించనున్నారు. కొరియా సంస్కృతికి మరియు లోకల్ క్యారెక్టర్ అయిన కనకరాజుకు మధ్య ఉన్న విచిత్రమైన సంబంధాన్ని దర్శకుడు మేర్లపాక గాంధీ తన మార్కు వినోదంతో వెండితెరపై ఆవిష్కరించబోతున్నాడు. ఇప్పటికే మేజర్ షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం, ఆఖరి షెడ్యూల్‌ను దక్షిణ కొరియాలోని అందమైన లొకేషన్లలో పూర్తి చేసుకోబోతుంది. యూవీ క్రియేషన్స్ మరియు ఫస్ట్ ఫ్రేమ్ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్లపై వంశీ, ప్రమోద్ మరియు విక్రమ్ ఈ చిత్రాన్ని భారీ బ్జడెట్‌తో నిర్మిస్తున్నారు. వరుస పరాజయాల తర్వాత వరుణ్ తేజ్ ఈ డిఫరెంట్ కథాంశంతో మళ్లీ హిట్ ట్రాక్ ఎక్కడం ఖాయమని అభిమానులు ఆశిస్తున్నారు. మనోజ్ రెడ్డి సినిమాటోగ్రఫీ అందిస్తున్న ఈ సినిమాను 2026 వేసవి కానుకగా ప్రేక్షకుల ముందుకు తీసుకురావడానికి సన్నాహాలు చేస్తున్నారు.

Edited, Printed, Published and Owned by MALLE NAGI REDDY Printed at LAXMI PUBLICATIONS H.No. 28-891/9, Journalist Colony, Chinthapally X Road, Miryalagda, Dist: Nalgonda-508207, Telangana.and Published at H.no.. 28 - 891/9, Chinthapally Bypass X Road, Miryalagda, Dist: Nalgonda-508207, Telangana."Editor: MALLE NAGI REDDY. RNI NO. TELTEL/2022/83470. Cell: 9666924232. gmail Id: manasakshi.in@gmail.com.